@vaartanews @mvnewstv
మన ఈ వార్త
www.mivaartanews.com
TGBIL/25/A0512
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
బుధవారం 16 సెప్టెంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో
వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు
సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



# పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి




# యూపీఐపై వడ్డన!

- ఉచిత లావాదేవీల విధానానికి కేంద్రం చెల్లుచీటీ.. వ్యాపారులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధింపు
- వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం చార్జీ
- రూ. 75 వేలు మించిన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్ గరిష్టంగా రూ. 300గా ఖరారు
- రైల్వే, టెలికం, బీమా, ఇంధన రంగాలకు రూ. 2 వేలకుపైగా జరిపే చెల్లింపులపై రూ. 5 చార్జీ
- వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు, చిరు వ్యాపారులకు మాత్రం ఉచితం
- ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 15 నుంచి అమల్లోకి.. కేంద్ర ఆర్థిక శాఖ నోటిఫికేషన్

## కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు
# వేదిక కాకూడదు




- కోచింగ్ కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలను సహించబోం
- అభ్యర్థులను రాజకీయ ఆందోళనలకు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- కోచింగ్ కేంద్రాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు
- నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలి
- ముఖ్యంగా జీవో నెంబరు 9లోని నిబంధనలకు అనుగుణంగానే సంస్థల నిర్వహణ ఉండాలి

**అమరావతి**

పోటీ పరీక్షల కోచింగ్ ముసుగులో రాజకీయ ఆటలు సాగితే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు కోచింగ్ కేంద్రాలు అడ్డాగా మారొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టపరంగా కొరడా ఝుళిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ వ్యవహారంపై సమీక్ష నిర్వహించిన సీఎం కోచింగ్ కేంద్రాల కార్యకలాపాలపై క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అభ్యర్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న వ్యవహారంపై అధికారులు సీఎంకు వివరించారు. పరీక్షల కోసం శిక్షణ పొందాల్సిన యువతను రాజకీయ కార్యక్రమాల్లోకి లాగడం - మిగతా3లో



## పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు

- మసూద్ అజర్ రివార్డ్‌పై భారత్?
- జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్‌పై రూ.70 లక్షల బహుమతి ప్రకటించిన పాక్
- ఇలాంటి ప్రకటనలు గతంలోనూ చూశామన్న భారత్
- ఉగ్రవాదంపై పాక్ కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



## మోదీ మళ్లీ రాజీపడ్డారు

- అమెరికా ఒత్తిడికి లొంగిపోయారు
- యూపీఐ ఛార్జీలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఐ చార్జీల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- రూ.2 వేల వరకు యూపీఐ లావాదేవీలకే ఫీజు మినహాయింపు ఎందుకని ఖర్గే ప్రశ్న
- అమెరికా ఒత్తిడికి మోదీ తలొగ్గరన్న రాహుల్



## ఏపీలో పురపాలక ఎన్నికల నిర్వహణపై
# ఈసీ ఫోకస్

- ఈ నెల 22న వార్డుల వారీగా ఓటర్ల జాబితా
- రాష్ట్రంలో 12 నగరపాలికలు, 29 పురపాలికల్లో ఓటర్ల జాబితా తయారీకి ఎస్ఈసీ కసరత్తు పూర్తి
- ఈ మేరకు 2 ప్రత్యేక నోటిఫికేషన్లపై ఎస్ఈసీ అనిల్‌చంద్ర పునేఠా సంతకాలు
- పురపాలక ఎన్నికల దిశగా ఈసీ అడుగులు

## శ్రీవారిసేవలో
# సీఎం చంద్రబాబు

- తిరుమలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు
- తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి సీఎం చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు
- కుటుంబసభ్యులతో కలిసి ఆయన తిరుమలకు తరలివచ్చారు
- సీఎం హోదాలో 16వ సారి ఆయన తిరుమలేశుడికి పట్టువస్త్రాలు సమర్పించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచి, అభివృద్ధిలో ముందుండేలా స్వామివారు ఆశీస్సులు అందించాలి
- శ్రీవారి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**అమరావతి**

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇవాళ సాయంత్రం 6.21 గంటల నుంచి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారి సమక్షంలో వేదగానాల మధ్య మంగళ వాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన శ్రీ అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, - మిగతా3లో



## మనం ఇంకా సిద్ధం కాలేదు..
## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి

- బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు
- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక
- ఏఐపై ఆందోళన వ్యక్తం చేసిన ఎలాన్ మస్క్, శామ్ ఆల్ట్‌మన్
- సమానత్వం కోసం ఏఐపై 1 బిలియన్ డాలర్లు కేటాయించిన గేట్స్ ఫౌండేషన్

# మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని కన్నుమూత

- మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ కన్నుమూశారు
- విశాఖలో నేడు గుండెపోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు
- జగన్ హయాంలో డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.



# యూపీఐపై వడ్డన!

**హైదరాబాద్:** దేశంలో దాదాపు ఆరేళ్లుగా కొనసాగుతున్న పూర్తి ఉచిత యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) చెల్లింపుల సేవలకు కేంద్ర ప్రభుత్వం తెరదించింది. యూపీఐ చెల్లింపులపై చార్జీల విధానాన్ని పునఃప్రవేశపెట్టాలంటూ గూగుల్ పే, అమెజాన్ పే, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, జియో పేమెంట్స్ బ్యాంక్ సహా మరికొన్ని సంస్థలు సభ్యులుగా ఉన్న పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెచ్చిన ఒత్తిడితోపాటు ఏటా రూ. 40 లక్షలకుపైగా టర్నోవర్ ఉండే వ్యాపారులపై చార్జీలు విధించాలన్న ఆర్‌బీఐ, బ్యాంకుల సూచనను పరిగణనలోకి తీసుకుంది. వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ. 2 వేలకుపైగా జరిగే యూపీఐ చెల్లింపుల లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించనున్నట్లు మంగళవారం ప్రకటించింది. అలాగే రూ. 75 వేలకన్నా ఎక్కువ విలువైన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్‌ను గరిష్టంగా రూ. 300గా ఖరారు చేసినట్లు తెలిపింది. అయితే రూ. 2 వేలలోపు వ్యక్తుల నుంచి వ్యాపారులకు జరిపే యూపీఐ చెల్లింపులతోపాటు వ్యక్తుల నుంచి వ్యక్తుల మధ్య జరిగే యూపీఏ లావాదేవీలు, చిరు వ్యాపారులకు ఎలాంటి ఎండీఆర్ చార్జీ వర్తించదని స్పష్టం చేసింది. అక్టోబర్ 15 నుంచి నూతన విధానం అమల్లోకి వస్తుందని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ, భారత జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పీసీఐ) సంయుక్తంగా నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఎండీఆర్ రుసుము రూపంలో ఏటా పేమెంట్స్ పరిశ్రమకు రూ. 16,000 కోట్లు వస్తాయని అంచనా.

**వినియోగదారులు చార్జీ చెల్లించక్కర్లేదు..**

'యూపీఏ ద్వారా చేసే చెల్లింపులపై వినియోగదారులు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. వ్యాపారుల చెల్లింపుల వ్యవస్థలో ఎండీఆర్ ఒక రకమైన చార్జీ. ఇది యూపీఐ చెల్లింపులు జరిపే వినియోగదారులపై విధించే చార్జీ కాదు. వ్యక్తులు ఎప్పటిలాగే ఎలాంటి పరిమితులు, కోటాలు లేకుండా పూర్తి ఉచితంగా యూపీఐ లావాదేవీలు కొనసాగించవచ్చు' అని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. ఎండీఆర్‌ను కస్టమర్ల నుంచి వసూలు చేయరాదని.. వ్యాపారులే భరించాలని స్పష్టం చేసింది. అలాగే ఎండీఆర్ చార్జీల భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపకుండా చూడాలని బ్యాంకులను ఆదేశించింది. అదే సమయంలో యూపీఐ యాప్‌ల ప్రొవైడర్లు ప్లాట్‌ఫాం ఫీజులు లేదా హిడెన్ చార్జీలు వసూలు చేయడాన్ని నిషేధించింది.

**కీలక రంగాలకు యూపీఐ చెల్లింపులపై..**

అయితే రైల్వే టికెట్ల బుకింగ్, టెలికం రీచార్జీలు, బీమా ప్రీమియం చెల్లింపులు, పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపుకోవడం వంటి వాటికి వ్యక్తులు రూ. 2 వేలకుపైగా జరిపే యూపీఐ చెల్లింపులపై ఒక్కో లావాదేవీకి రూ. 5 చొప్పున ఎండీఆర్ వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అలాగే రూ. 2 వేలకు మించిన విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, పైప్డ్ గ్యాస్ బిల్లులపై జరిపే యూపీఏ చెల్లింపులతోపాటు రూ. 2 వేలకు మించిన స్కూలు ట్యూషన్ ఫీజు, యూనివర్సిటీ ఫీజు చెల్లింపులపైనా ఒక్కో లావాదేవీపై




రూ. 5 చొప్పున ఎండీఆర్ ఉంటుందని పేర్కొంది. అయితే రూ. 2 వేలకన్నా తక్కువగా ఉండే బిల్లులు, ఫీజులపై మాత్రం ఎలాంటి టీడీఆర్ ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. మరోవైపు మ్యూచువల్ ఫండ్లు, సెక్యూరిటీల చెల్లింపులు, స్టాక్‌బ్రోకర్లు, డీలర్ల ద్వారా జరిపే చెల్లింపులపై 0.02 శాతం టీడీఆర్ వర్తిస్తుందని తెలిపింది. అయితే వ్యక్తుల ఖాతా నుంచి వ్యాపారుల ఖాతాకు నేరుగా జరిగే యూపీఐ చెల్లింపులకు మాత్రమే ఎండీఆర్ వర్తిస్తుందని.. యుటిలిటీ బిల్లులు, ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, పునరావృత పెట్టుబడులకు సంబంధించి అమలయ్యే యూపీఐ మ్యాండేట్‌లు లేదా ఆటోపే విధానాలకు ఎండీఆర్ ఉండదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.

**ఎందుకీ చార్జీ?**

మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) ద్వారా వసూలయ్యే మొత్తంలో కొంత యూపీఐ లావాదేవీల సేవలు అందిస్తున్న బ్యాంకులు, యాప్‌లకు పంచుతామని ఎన్‌పీసీఐ తెలిపింది. అలాగే మిగిలిన మొత్తాన్ని దేశంలో మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల ఊతానికి, నూతన ఆవిష్కరణాలు, సైబర్ సెక్యూరిటీ, కస్టమర్ సర్వీస్ రంగాలకు ఉపయోగిస్తామని వివరించింది. అలాగే టైర్--3 పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ--కాశ్మీర్, లద్దాఖ్‌లలో డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, ఆర్థిక రాయితీలు ఇవ్వడానికి ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కొత్త వ్యాపారులను డిజిటల్ పరిధిలోకి తీసుకురావడానికి ఈ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించనుంది. దేశంలో 2021లో కోవిడ్ వ్యాప్తి వేళ యూపీఐ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఎండీఆర్ చార్జీని తొలగించిన కేంద్ర ప్రభుత్వం.. దీనివల్ల బ్యాంకులు, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లకు అయ్యే వ్యయాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా భరిస్తూ వచ్చింది. అయితే యూపీఏ సేవల నిర్వహణ, సర్వర్ల బ్యాండ్‌విడ్త్ వ్యయం, బ్యాంకుల సాంకేతిక సహాయ ఖర్చులు ఏటా సుమారు రూ. 20 వేల కోట్లను చేరడంతో తమ బడ్జెట్ కేటాయింపుల ద్వారానే ఆ మొత్తాన్ని భర్తీ చేయలేమని కేంద్రం చెబుతోంది. యూపీఐని నిర్వహిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకారం ఆగస్టులో దేశవ్యాప్తంగా రూ. 29,82,356 కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగాయి. అలాగే లావాదేవీల సంఖ్య 2,451 కోట్లు దాటింది.

**లావాదేవీల వాటా ఇలా..**

-- ఆగస్టులో నమోదైన యూపీఐ లావాదేవీల సంఖ్యలో 63 శాతం వాటా వ్యాపారులకు చేసిన చెల్లింపులదే.

-- వ్యాపారులకు చేసిన మొత్తం చెల్లింపుల్లో రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీల వాటా 67 శాతం. అంటే వ్యాపార రంగంలో జరిగే మెజారిటీ నగదు చలామణి పెద్ద మొత్తాల్లోనే సాగుతోంది.

-- సంఖ్య పరంగా చూస్తే రూ. 2,000 పైబడిన లావాదేవీలు కేవలం 4 శాతం మాత్రమే. కానీ విలువ పరంగా అవి 67 శాతం ఉండటం వల్ల ఎలక్ట్రానిక్స్ కొనుగోళ్లు, బట్టలు, బంగారు ఆభరణాలు, విమాన/రైలు టికెట్లు, హోటల్ బిల్లుల వంటి పెద్ద చెల్లింపులపై ఈ అదనపు భారం పడనుంది.

-- వ్యాపారులు ఈ ఎండీఆర్ భారాన్ని తాము భరించలేక వినియోగదారులపైకి నెట్టేసే ప్రమాదం ఉంది. దీనివల్ల పెద్ద కొనుగోళ్లు చేసేటప్పుడు ప్రజలు యూపీఐని పక్కనపెట్టి మళ్లీ నగదు వైపు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది.

-- నెలవారీ వ్యాపార టర్నోవర్ రూ. 1 లక్ష లోపు ఉన్న చిన్న చిన్న దుకాణదారులకు ఈ రుసుము నుండి పూర్తి మినహాయింపు ఇచ్చారు.

-- ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు పంపే వ్యక్తిగత నగదు బదిలీల విషయానికి వస్తే మొత్తం యూపీఐ లావాదేవీల విలువలో దీని వాటా అత్యధికంగా 70 శాతం.

-- పర్సన్--టు--పర్సన్ విభాగంలో జరిగిన మొత్తం లావాదేవీల విలువలో రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన బదిలీల వాటా ఏకంగా 85 శాతం నమోదైంది.

-- సంఖ్య పరంగా ఇవి 18 శాతం మాత్రమే అయినప్పటికీ, విలువలో 85 శాతం కలిగి ఉండటం గమనార్హం.

మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్): మనం ఏదైనా దుకాణానికి వెళ్లి డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డిజిటల్ పద్ధతిలో డబ్బులు చెల్లించినప్పుడు.. ఆ సేవను అందించినందుకు బ్యాంకులు, చెల్లింపు కంపెనీలు వ్యాపారి నుండి వసూలు చేసే రుసుము.

-- డిజిటల్ చెల్లింపు చేసినప్పుడు ఆ డబ్బు వినియోగదారుడి ఖాతా నుండి వ్యాపారి ఖాతాకు సురక్షితంగా చేరాలి. దీనికోసం పని చేసే బ్యాంకులు, కార్డు కంపెనీలు, యాప్‌లు తమ సాఫ్ట్‌వేర్, భద్రతను నిర్వహించడానికి ఈ చార్జీని తీసుకుంటాయి.

-- నిబంధనల ప్రకారం ఈ భారాన్ని వ్యాపారస్తులే భరించాలి. వినియోగదారులు కాదు. ఉదాహరణకు ఈ రుసుము 1 శాతం ఉందనుకుందాం. దుకాణంలో మీరు రూ. 3,000 చెల్లిస్తే వ్యాపారికి రూ. 2,700 మాత్రమే అందుతాయి. ఛార్జీల కింద రూ. 30 కట్ అవుతుంది.

-- వ్యాపారస్తులు తమ లాభాలు తగ్గిపోకుండా ఉండటానికి ఈ భారాన్ని వస్తువుల ధరలు పెంచి చివరికి వినియోగదారుల పైకే నెట్టేసే ప్రమాదం ఉంది.

# 'పాక్‌కు ఇలాంటి జిమ్మిక్కులు కొత్తేం కాదు'

జైషే మహ్మద్ చీఫ్, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజర్‌పై పాకిస్థాన్ మరోసారి రివార్డ్ ప్రకటించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆ ప్రకటనను జిమ్మిక్కులుగా కొట్టిపారేసింది. కేవలం ప్రకటనలతో అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించలేరని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పాకిస్థాన్ నిజంగా చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

మసూద్ అజర్‌పై బహుమతి కొనసాగిస్తున్నట్లు ప్రటకన పాక్? చేసే ఇటువంటి జిమ్మిక్కులు, ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కొత్తేమీ కాదని జైస్వాల్ ఎద్దేవా చేశారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశం ఇలాంటి బూటకపు ప్రకటనలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పాక్ నిజంగా ఉగ్రవాదంపై పోరాడాలను కుంటే కఠినమైన, స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకటనలు చేయడం కాకుండా ఉగ్రవాద సంస్థలు, వాటి నాయకత్వంపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పై ఉందని స్పష్టం చేసింది.

**భారత్‌కు మోస్ట్ వాంటెడ్**

మసూద్ అజర్ పేరు పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎఫ్?ఐఏ) రెడ్ బుక్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో ఉంది. భారత్‌లో జరిగిన పలు కీలక ఉగ్రదాడులతో అతడికి సంబంధాలున్నాయని భారత దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. 2001 పార్లమెంట్‌పై దాడి, 2008 ముంబయి ఉగ్రదాడులు, 2016 పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై దాడి, 2019 పుల్వామా ఉగ్రదాడి వంటి ఘటనల



నేపథ్యంలో మసూద్ అజర్ భారత్‌కు అత్యంత కీలకమైన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడిగా ఉన్నాడు. అతడిని 2019 మేలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇదిలా ఉండగా, మసూద్ అజర్ తమ దేశంలో లేడని, అతడు అఫ్ఘనిస్థాన్?కు పారిపోయాడని పాకిస్థాన్ కొంతకాలంగా చెబుతోంది. జైషే మహ్మద్ అధినేత అఫ్ఘాన్? నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాడని ఇస్లామాబాద్ వాదిస్తోంది. అయితే పాక్ వాదనను అఫ్ఘాన్? తాలిబన్ ప్రభుత్వం ఇటీవల ఖండించింది. అజర్ తమ దేశంలో లేదని అక్కడి విదేశాంగ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి స్పష్టం చేశారు.

**మూడు పరస్పర అంశాలపై భారత్-చైనా సంబంధాలు**

మరోవైపు భారత్-చైనా సంబంధాలపైనా జైస్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య జరిగిన సమావేశం సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలకు గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అనే మూడు పరస్పర అంశాలపై ఆధారపడి ఉండాలని పునరుద్ఘాటించారు. 18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా జిన్?పింగ్? భేటీలో భారత ప్రధాన ఆందోళనలను మోదీ ప్రస్తావించినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

'భారత్-చైనా సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతత తప్పనిసరి అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలు, అవగాహనలను ఇరుదేశాలు గౌరవించాలని పేర్కొన్నారు. అదే సమయంలో సరిహద్దు వివాదానికి దీర్ఘకాలిక, రాజకీయ పరిష్కారం కోసం చర్చలు కొనసాగించేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన, న్యాయమైన పరిష్కారం దిశగా ముందుకు సాగాలని నిర్ణయించాయి. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల్లో ఉమ్మడి ప్రయోజనాలను మరింత విస్తరించుకోవాలని కూడా ఇరుదేశాలు అభిప్రాయపడ్డాయి' అని రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

**బీజింగ్ వ్యాఖ్యలకు భిన్నంగా దిల్లీ వైఖరి**

ఇదిలా ఉండగా, చైనా తన ప్రకటనలో భారత్, చైనాలను 'ప్రత్యర్థుల కంటే భాగస్వాములు'గా పేర్కొన్నప్పటికీ, దిల్లీ మాత్రం అదే పదజాలాన్ని ఉపయోగించలేదు. ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడం, పరస్పర గౌరవం, ఇరుదేశాల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంపైనే భారత్ దృష్టి పెట్టింది. తైవాన్, టిబెట్ అంశాల్లో భారత్ తన వైఖరిని పునరుద్ఘాటించిందంటూ చైనా ప్రకటనలో పేర్కొన్న అంశాలపై, భారత అధికారిక ప్రకటనలో మాత్రం ప్రధానంగా సరిహద్దు శాంతి, ఒప్పందాల అమలు వంటి మూడు అంశాలకే ప్రాధాన్యత లభించింది.

## మనం ఇంకా సిద్ధం కాలేదు..
## ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి



టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఏఐ' పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు. "ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన 'హగ్గింగ్ ఫేస్ ఘటన'ను ఆయన ప్రస్తావించారు. ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ 'గోల్‌కీపర్స్ రిపోర్ట్'లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

## అంతరిక్షంలో అమెరికా ఆయుధాలు..
## తీవ్రంగా స్పందించిన చైనా

అంతరిక్షంలో అమెరికా ఆయుధాలను మోహరించడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. అంతరిక్షంలో సైనిక కార్యకలాపాలను, ఆయుధ సమీకరణను తక్షణమే నిలిపివేయాలని వాషింగ్టన్‌ను డిమాండ్ చేసింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అంతరిక్షంలో తమ వద్ద "కక్ష్య నియంత్రణ ఆయుధాలు" ఉన్నాయని యూఎస్ ఎయిర్ ఫోర్స్ సెక్రటరీ ట్రాయ్ మీంక్ బహిరంగంగా అంగీకరించిన మరుసటి రోజే చైనా ఈ విధంగా స్పందించింది. తమ బలగాలపై జరిగే శత్రు దాడులను తిప్పికొట్టేందుకే ఈ ఆయుధాలను మోహరించినట్లు ఆయన వెల్లడించారు. అయితే, ఇవి ఎలాంటి ఆయుధాలు, వాటి సామర్థ్యాలేమిటనే వివరాలను మాత్రం ఆయన బహిర్గతం చేయలేదు. ఆ వివరాలు వెల్లడిస్తే వాటి వ్యూహాత్మక ప్రాధాన్యత దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. "అంతరిక్షాన్ని కేవలం శాంతియుత ప్రయోజనాలకే వినియోగించాలి. దానిని యుద్ధ క్షేత్రంగా మార్చే ఏ ప్రయత్నాన్నైనా చైనా వ్యతిరేకిస్తుంది. స్పేస్‌లో ఆయుధ పోటీని మేం నిరోధిస్తాం. అమెరికా తన సైనిక కార్యకలాపాలను నిలిపివేసి, ప్రపంచ వ్యూహాత్మక స్థిరత్వాన్ని కాపాడాలి" అని చైనా తన ప్రకటనలో స్పష్టం చేసింది. 1967 నాటి అంతరిక్ష ఒప్పందం ప్రకారం రోదసిలో అణుబాంబులు వంటి సామూహిక విధ్వంసక ఆయుధాల వినియోగాన్ని నిషేధించారు. అయితే, ఉపగ్రహాలను అడ్డుకునే సంప్రదాయ ఆయుధాలపై ఎటువంటి నిషేధం లేదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌లో భాగంగానే ఈ సైనిక విస్తరణ జరుగుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు, చైనా, రష్యాలు కూడా ఇటువంటి కౌంటర్-స్పేస్ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తుండటంతో, రోదసిలో కొత్త ఆయుధ పోటీ ప్రారంభమైందన్న ఆందోళనలు ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.

## పరస్పర సున్నితత్వం పాటించాలి

న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

## మోదీ మళ్లీ రాజీపడ్డారు

దేశవ్యాప్తంగా విస్తృతంగా వినియోగిస్తున్న యూపీఐ చెల్లింపులపై కేంద్రం తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు మార్గం సుగమం చేస్తోందంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. రూ. 2 వేలకుపైబడిన వ్యాపారి యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించే అవకాశం కల్పించడం ద్వారా జీరో-చార్జీ విధానాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ వ్యవహారాన్ని అమెరికా చెల్లింపు సంస్థల ఒత్తిడితో ముడిపెట్టిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి అమెరికా ఒత్తిడికి లొంగిపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'యూపీఐ లావాదేవీలపై ఫీజులు విధించేందుకు ప్రభుత్వం నిశ్శబ్దంగా మార్గం సుగమం చేస్తోంది. రూ. 2 వేలకుపైబడిన వ్యాపార సంబంధిత యూపీఐ లావాదేవీలపై భవిష్యత్తులో ఎండీఆర్ విధించే అవకాశం ఉంది. యూపీఐ లావాదేవీల పరిమాణంలో రూ. 2వేలకు పైబడిన చెల్లింపులు కేవలం ఐదు మాత్రమే ఉన్నాయి. అయితే విలువ పరంగా చూస్తే ఇవే దాదాపు 65 శాతం వరకు ఉంటాయి. వినియోగదారుల నుండి ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. కానీ కస్టమర్ల నుంచి నేరుగా ఎలాంటి యూపీఐ ఫీజు వసూలు చేయబోమని ప్రభుత్వం చెబుతోంది. అయితే దుకాణదారులపై విధించే చార్జీలను ఎవరు భరిస్తారు? అవి వస్తువుల ధరల్లోకి చేరి చివరకు వినియోగదారుల జేబు నుంచే బయటకు వస్తాయి' అని రాహుల్ గాంధీ అన్నారు.

**అమెరికా కంపెనీల ఒత్తిడే కారణమా?**

భారత్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న జీరో ఎండీఆర్? విధానంపై అమెరికాకు చెందిన చెల్లింపు సంస్థలు చాలాకాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. యూపీఐ ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు వ్యాపారుల నుంచి ఎండీఆర్ వసూలు చేయకపోవడం వల్ల చెల్లింపు సంస్థలకు ఆదాయ అవకాశాలు పరిమితమవుతున్నాయన్న వాదనలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తీసుకున్న చర్యలు, గతంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేస్తున్నాయని రాహుల్ అన్నారు. అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ మరోసారి లొంగిపోయారని వ్యాఖ్యలు చేశారు.

**కేంద్రంపై ఖర్గే ఫైర్**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీలపై చార్జీలు విధించేందుకు కేంద్ర ప్రభుత్వం పరోక్షంగా మార్గం సుగమం చేస్తోందని ఆరోపించారు. రూ. 2 వేల వరకు జరిగే యూపీఐ లావాదేవీలకు మాత్రమే చార్జీలు ఉండవని పరిమితి విధించడం ద్వారా భవిష్యత్తులో పెద్ద మొత్తాల డిజిటల్ చెల్లింపులపై ఫీజులు విధించే అవకాశం కల్పించారని విమర్శించారు. ఇప్పటికే అధిక ద్రవ్యోల్బణంతో సామాన్యులపై ఆర్థిక భారం పెరిగిందని, ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపైనా అదనపు భారం మోపే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.

**పెద్ద నోట్ల రద్దును గుర్తు చేసిన ఖర్గే**

యూపీఐ చార్జీల అంశాన్ని పెద్ద నోట్ల రద్దుతో ముడిపెట్టి ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దశాబ్దం క్రితం నోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. పెద్ద నోట్ల రద్దు వల్ల ఎదురైన పరిణామాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు.. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడమే ఆ నిర్ణయం వెనుక ఉద్దేశమని ప్రభుత్వం వివరించిందని గుర్తుచేశారు. నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు దేశాన్ని తీసుకెళ్లాలని అప్పట్లో కేంద్రం చెప్పిందని తెలిపారు. అదే సమయంలో ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి యూపీఐపై ఎలాంటి పన్ను లేదా చార్జీలు విధించబోమని చెప్పినట్లు ఖర్గే గుర్తుచేశారు. అయితే తాజాగా రూ. 2 వేలకుపైబడిన లావాదేవీలకు సంబంధించి చార్జీల అంశం తెరపైకి రావడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**'రానున్న కాలంలో ్రా2ూ చెల్లింపులకూ చార్జీలు?'**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ కూడా ఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం విధించిన లావాదేవీ పరిమితిని భవిష్యత్తులో మరో నోటిఫికేషన్ ద్వారా మార్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పుడు రూ. 2 వేల పరిమితి ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో దీనిని మార్చి ఇతర రకాల యూపీఐ లావాదేవీలపైనా ఫీజులు విధించే అవకాశం లేకపోలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే సాధారణ యూపీఐ చెల్లింపులు కూడా భవిష్యత్తులో చార్జీల పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డిజిటల్ చెల్లింపుల రంగాన్ని అమెరికా కంపెనీలకు మరింత అనుకూలంగా మార్చేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారా అని నిలదీశారు. ప్రభుత్వం పారదర్శకత, నిజాయతీ విషయంలో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆయన విమర్శించారు. యూపీఐ వినియోగదారుల్లో అనవసరమైన ఆందోళనకు తావిచ్చేలా నిర్ణయాలు ఉండకూడదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రూ. 2వేలకు పైబడిన యూపీఐ లావాదేవీలపై మర్చంట్ ఛార్జీలపై త్వరలో బ్యాంకుల ప్యానెల్? ఒక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ ప్యానెల్?లో యూపీఐ అండ్

## మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని కన్నుమూత

**గుండెపోటుతో విశాఖలో మృతి.. కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి చేరుకున్న వైసీపీ, టీడీపీ నేతలు**



**ఏలూరు జిల్లా మీ వార్త సెప్టెంబర్ 15** మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆళ్ల నాని (56) మంగళవారం ఉదయం గుండెపోటుతో విశాఖపట్నంలో కన్నుమూశారు. పండగ సందర్భంగా అత్తగారింటికి వచ్చిన ఆయనకు ఒక్కసారిగా గుండెలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన సీతమ్మధారలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు సమాచారం.ఏలూరు జిల్లా ఏలూరుకు చెందిన ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ అలియాస్ ఆళ్ల నాని.. కాంగ్రెస్ నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004 నుంచి 2009 వరకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2013 నుంచి 2017 వరకు శాసన మండలి సభ్యుడిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆళ్ల నాని.. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో వైద్య, ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిగా కూడా పనిచేశారు. రాజకీయాల్లో వర్గాలు, గ్రూపులకు అతీతంగా వ్యవహరించే నేతగా ఆళ్ల నాని గుర్తింపు పొందారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా పరిపాలనా సామర్థ్యం కలిగిన నేతగా కూడా ఆయనకు పేరు ఉంది. అన్ని వర్గాల నేతలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడంతో రాజకీయ వర్గాల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఆళ్ల నాని మృతిచెందిన విషయం తెలియగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి చేరుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆయన భౌతికకాయాన్ని మురళీనగర్‌లోని నివాసానికి తరలించారు. దీంతో పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పిస్తున్నారుఆళ్ల నానికి గతంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయా? గుండెపోటుకు ఖచ్చితమైన కారణాలేమిటన్న దానిపై వైద్యులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఆళ్ల నాని ఆకస్మిక మరణంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## కోటి రూపాయల విలువైన చెక్కుల పంపిణీ చేసిన -ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 15( మీ వార్త విలేఖరి రవి).** 200 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. కోటి రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను వి.వి.మెరక అల్లూరి సత్యనారాయణ రాజు ఫంక్షన్ హాల్ నందు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని త్వరితగతిన అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు.ఇప్పటివరకు 1540 బాధిత కుటుంబాలకు 10.50 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షుడు, డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నవారు దేశద్రోహులు అని ప్రకటించాలని -జగడం డిమాండ్



**రాజోలు సెప్టెంబర్ 15 (మీ వార్తా విలేకరి రవి).** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై కల్పిత రాజ్యాంగం అని మాట్లాడుతున్న హమారా ప్రసాద్ పై దేశ ద్రోహులు అని ప్రకటించి వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు అధ్యక్షుడు జగడం సత్యనారాయణ డిమాండ్ చేస్తున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనుసరించి, దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నారు. అటువంటి రాజ్యాంగాన్ని కల్పిత రాజ్యాంగం ఎలా అవుతుంది. భారతదేశం అంతా 140 కోట్ల మంది భారత రాజ్యాంగాన్ని అనుసరించి జీవిస్తున్నారు వారి హక్కులు అధికారాలు ప్రతిదీ రాజ్యాంగం లో పొందుతున్నారు.అటువంటి రాజ్యాంగాన్ని కల్పితం అన్న వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయరని డిమాండ్ చేస్తున్నారు. భారతదేశంలో ఉన్న ఎంపీలు గాని ,ఎమ్మెల్యేలు గానీ వారు పదవులు భారత రాజ్యాంగం అనుసరించి వాటిని అనుభవిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చర్య తీసుకోవాలని ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు డిమాండ్ చేయట్లేదు అని ప్రశ్నిస్తున్నారు. మీరు అనుభవించే పదవులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచినారు కాబట్టే మీరు ఆ పదవులు అనుభవిస్తున్నారు. ఎందరో దళిత ఐ ఏ స్, ఐపీఎస్ లు ఉన్నారు వారు ఎందుకు హమారా ప్రసాద్ పై చర్య తీసుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని, దేశ ప్రధాని ఎందుకు కోరడం లేదు. వెంటనే హమారా ప్రసాద్ ని అరెస్ట్ చేయాలని, ఇకపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన, రాజ్యాంగం పైన ఎవరూ మాట్లాడిన వెంటనే వారిపై చర్య తీసుకోవాలని జగడం సత్యనారాయణ డిమాండ్ చేస్తున్నారు.

## మత్తు ఇంజెక్షన్ల అక్రమ విక్రయాల కేసులో అర్ ఎంపీ వైద్యుడు అరెస్ట్

**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 15 ( మీ వార్త ప్రతినిధి ):**ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్ వారి సూచనల మేరకు, పట్టణ డిఎస్పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్ వి సుభాష్ గారి మరియు ఎస్ ఐ .వీర ప్రసాద్ సిబ్బంది కలసి ట్రామడాల్ ఇంజెక్షన్ల అక్రమ కొనుగోలు, నిల్వ, విక్రయాలపై కేసులో కుక్కునూరు కు చెందిన అర్ ఎంపీ వైద్యుడు గిల్ల నాగేంద్రకుమార్ వద్ద నుండి 73 ట్రామడెక్స్ మత్తు ఇంజెక్షన్లను స్వాదినం చేసుకున్నారు.అతని పై పలు సెక్షన్లు కింద కేసు నమోదు చేశారు . మత్తు ఇంజెక్షన్లను అక్రమంగా కొనుగోలు చేసి, ఎటువంటి బిల్లులు లేకుండా మరియు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్న వ్యవహారం దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.ఈ కేసులో గతంలో శ్రీ లక్ష్మి శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ యజమాని కాండ్రేగుల లక్ష్మణ సాయి కిషోర్ ను, జ్యోతిక పెద్దింటి మెడికల్ షాప్ యజమాని ఏలూరి సతీష్, రూపా పెద్దింటి మెడికల్ ఏజెన్సీ యజమాని ఏలూరి దుర్గా ప్రసాద్, దేవ రాజశేఖర్, చిరు మెడికల్ జనరల్స్ షాప్ యజమాని తమ్మిశెట్టి చిరంజీవి, శ్రీ భవాని మెడికల్ ఏజెన్సీస్ యజమాని మాధవరపు శివకృష్ణ,అరెస్ట్ చేసి రేమాండ్ కి పంపించారు . వారి విచారణ మరియు దర్యాప్తు ఆధారంగా పగిల్ల నాగేంద్రకుమార్ ట్రామడాల్ ఇంజెక్షన్లను కొనుగోలు చేసి అక్రమంగా విక్రయిస్తున్నట్లు దర్యాప్తు తేలడంతో అతన్ని అరెస్ట్ చేశారు.

## 5 లక్షల ఉత్తరాలతో ప్రధాని మోడీ జన్మదిన శుభాకాంక్షలు -భాజపా ఎస్సీ మోర్చా



**విజయవాడ, సెప్టెంబర్ 15 ( మీ వార్త ప్రతినిధి ):**వినాయకచవితి సందర్భంగా భాజపా రాష్ట్ర పార్టీ కార్యాలయం లో ప్రధాని నరేంద్రమోడీ 76 వ జన్మదిన కార్యక్రమాలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. "సేవా సంకల్ప అభియాన్ " లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ మోర్చా అత్యంత ప్రతిష్టంగా చేపట్టిన కార్యక్రమం 5 లక్షల ఉత్తరాలతో మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రిక మరియు పోస్ట్ కార్డు నమూనా ను రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ మరియూ రాష్ట్ర పదాధికారులు మరియు ముఖ్యనాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ మాట్లాడుతూ 25 సంవత్సరాలు పాటు ప్రజలతో ఎన్నుకోబడి రాజ్యాంగ పదవిలో కొనసాగటం సామాన్య విషయం కాదని, కేవలం నరేంద్రమోడీ కే సాధ్యమయ్యిందని అన్నారు. ఈనెల 17 న అయన జన్మదిన కార్యక్రమం సందర్భంగా దేశావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు ప్రతీ కార్యకర్త "సేవా సంకల్ప అభియాన్ " లో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాల్లో భాగంగా భాజపా ఎస్సీ మోర్చా వినూత్న కార్యక్రమం చేపట్టిందని అందులో భాగమే ప్రధాని నరేంద్ర మోడీ కి నేరుగా 5 లక్షల ఉత్తరాలతో శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం చేపట్టడం శు భపరిణామమని రాష్ట్రం లో విద్యార్థులు, రైతులు, వ్యాపారావేత్తలు, కేంద్ర పథకాల లబ్ధిదారులు ఇందులో భాగస్వామ్యం కావటం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ ఇంచార్జ్ ఉప్పలపాటి శ్రీనివాస రాజు, ముప్పల వెంకట సుబ్బయ్య, షేక్ బాజీ, చిగురుపాటి కుమారస్వామి, షేక్ బాషా, వుల్లూరి గంగాధర్, అడ్డూరి శ్రీరామ్, సర్వశుద్ధి రాజు, సోలే వెంకట కోటేశ్వరరావు, బొమ్మదేవర రత్నకుమారి, చిన్నపురెడ్డి రవీంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా, ఓబీసీ మోర్చా, మహిళా మోర్చా,మైనార్టీ మోర్చా, కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఎన్ డి ఏ ప్రోత్సాహం: వలవల బాబ్జి



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి) ముంబైలో జరిగిన భవన నిర్మాణ** కార్మికుల జాతీయ సదస్సులో భవన నిర్మాణ కార్మికులను ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి) అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర కార్మిక, ఉపాధి మరియు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే సంబంధిత మంత్రులు అధికారులు పాల్గొన్నారని తెలిపారు.కార్మికులకు సులభంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, దళారుల ప్రమేయం లేకుండా సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్ తో సహా 9 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల డిజిటల్ కూలీ అడ్డా అనే కొత్త విధానాన్ని ప్రారంభించాయి.కార్మికులకు స్థానికంగా సంక్షేమ పథకాలు, ఉద్యోగ సమాచారం మరియు నమోదు సౌకర్యాలను ఒకే చోట అందించడానికి క్షేత్రస్థాయిలో సహాయ కేంద్రాలను అందుబాటులోకి తెచ్చారు.నిర్మాణ రంగం నుంచి వసూలు చేసే సంక్షేమ నిధులలో పారదర్శకత, నిజసమయ పర్యవేక్షణ కోసం ఆన్ లైన్ నిధుల వసూలు పోర్టల్ ను విస్తరించాలని నిర్ణయించారు.

కొత్త కార్మిక చట్టాల పరిధిలో నిర్మాణ రంగానికి చెందిన కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.కార్మికుల అంతర్రాష్ట్ర వలసలతో పాటు అంతర్జాతీయ వలసలను దృష్టిలో ఉంచుకుని, వారి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కార్మిక సమాచార సాంకేతిక వ్యవస్థను వినియోగించాలని కేంద్రం సూచించింది.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు



**గోకవరం, సెప్టెంబరు 15 ( మీ వార్త విలేఖరి ):**మండల కేంద్రమైన గోకవరంలోని రామన్నదొర వీధిలో మద్దాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మహిళా కమిటీ, యూత్ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మి గణపతి మట్టి వినాయక మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పదిలం లక్ష్మీనారాయణ--మహాలక్ష్మి దంపతులు, మొగడ ప్రభాకరరావు--లక్ష్మి సూర్యప్రభ దంపతులు, మంగళవారం ఉప్పాడ విజయకుమార్ రెడ్డి సాయి లక్ష్మి దంపతుల చేతుల మీదుగా అర్చకులు ఆనిమళ్ల శ్రీరామ్ శర్మ మంత్రోత్సవాలతో విఘ్నేశ్వరునికి అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు అడుగుల మట్టి వినాయకుని విగ్రహం వద్ద వేదమంత్రోచ్చారణలు, పూజా కార్యక్రమాలు భక్తిపూర్వక వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. పరిసర ప్రాంతం మొత్తం గణపతి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుని ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు

## పెంటపాడు లో సమ్మెకు దిగిన వీఆర్ఏలు



**పెంటపాడు సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** తమ న్యాయమైన కోరికల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంయుక్త కమిటీ ఆదేశాల మేరకు పెంటపాడు మండల గ్రామ రెవెన్యూ సహాయకులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు.మండల గ్రామ రెవెన్యూ సహాయకుల అధ్యక్షులు కాజులూరి ధనరాజు, ఉపాధ్యక్షులు కె. మధు ఆధ్వర్యంలో ఈ సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను ఈ విధంగా వెల్లడించారు.గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతన స్కేలు అమలు చేయాలని,అర్హులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులుగా, సహాయకులుగా, కాపలాదారులుగా, వాహన చోదకులుగా పదోన్నతి కల్పించాలని,గ్రామీణ గ్రామ రెవెన్యూ సహాయకులను క్రమబద్ధీకరించాలి అని డిమాండ్ చేశారు.

## రియల్ బాహుబలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**అమలాపురం సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** జనసైనికుని కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందజేసి రియల్ బాహుబలి అని నిరూపించుకున్నారు ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా బ్యానర్లు కడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన అమలాపురం నియోజకవర్గం, బెండమూర్లంక గ్రామానికి చెందిన జనసైనికుడు రొళ్ళ ప్రేమ్ కుమార్ కుటుంబానికి తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అండగా నిలిచారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే,బెండమూర్లంక ప్రేమ్ కుమార్ ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రేమ్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం తన సొంత నిధుల నుంచి రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలిచి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ఓజోన్ పొరపై విద్యార్థులకు అవగాహన



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 15 ( మీ వార్త ప్రతినిధి ):**మండలం లోని శ్రీనివాసపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓజోన్ పొర పరిరక్షణ నిమ్మితం మానవ ఆకారంలో విద్యార్థులు కూర్చుని అవగాహన. కల్పించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఇ గంగాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచాలని, ప్లాస్టిక్ వినియోగం తక్కువగా ఉండాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపియున్నారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16వ తేదీన అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటారని భూమికి సూర్యుని నుండి వచ్చే హానికరమైన అల్ట్రావయోలెట్ కిరణాల నుండి రక్షించే ఓజోన్ పొర ప్రాముఖ్యతను తెలియజేశారు. ఓజోన్‌ను దెబ్బతీసే కారకాలపై ప్రజల్లో మరియు ప్రభుత్వాల్లో అవగాహన పెంచడం. 1987 సెప్టెంబర్ 16న వివిధ దేశాలు మాంట్రియల్ ప్రోటోకాల్‌పై సంతకాలు చేశాయని,1994లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 16ను అధికారిక ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు సూచించారు.ఓజోన్ పొర సూర్యుని నుండి వచ్చే ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుంటుందని చర్మ క్యాన్సర్, కంటిశుక్లం వంటి వ్యాధుల నుండి మానవాళిని కాపాడుతుంది.భూమిపై జీవకోటి మనుగడకు ఇది ఎంతో అవసరమని సూచించారు.

## కొత్త పెన్షన్లు కోసం చేస్తున్న ఆన్ లైన్ ప్రక్రియను పరిశీలించిన బోరగం శ్రీనివాస్..



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 15** పోలవరం మండలం పోలవరం సచివాలయములో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్న కొత్త పెన్షన్లు విధి విధానాలను ఏపీ ట్రైకర్ చైర్మన్, టిడిపి పోలవరం ఇంచార్జ్ బోరగం శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామ వార్డు సచివాలయం సిబ్బందికి సూచించారు. ఆన్లైన్ ప్రక్రియ ఎలా జరుగుతుంది, ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా, ఎన్ని దరఖాస్తులు ఆన్లైన్ అయ్యాయి వంటి పలు అంశాలను వెల్ఫేర్ అసిస్టెంట్ అంజి బాబును అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ఎలాంటి ఇబ్బంది కలవకుండా పెన్షన్ కోసం దరఖాస్తులు ఆన్లైన్ చేయాలని సిబ్బంది కి తెలిపారు .. అర్హులైన పెన్షన్ దారులకు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చందాల వసూళ్ల కోసం రహదారులపై వాహనాలను అడ్డుకోవద్దు..

**పోలవరం ఎస్సై పి . అప్పారావు**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 15** వినాయక చవితి సందర్భంగా గణపతి చందాల వసూళ్ల కోసం రహదారులపై వాహనాలను అడ్డుకోవద్దని పోలవరం ఎస్సై పి . అప్పారావు సూచించారు. పోలవరం గోదావరి ఒడ్డునుంచి తాడిపూడి వరకు ప్రధాన రహదారిపై త్రిచక్ర వాహనాలు, పెద్ద వాహనాలు వేగంగా రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. చందాల కోసం పిల్లలు, యువకులు, పెద్దలు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి వాహనాలను ఆపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. గణపతి మండపాల నిర్వాహకులు తమ కమిటీ సభ్యులు వాహనాలకు అడ్డుగా రాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సై సూచించారు.

# లోకేష్ బాబు గారి పెడన పర్యటనను విజయవంతం చేద్దాం:

**కృత్తివెన్ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి రత్తయ్య**



**కృత్తివెన్ను సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** గౌరవ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపు మేరకు , నెల 17వ తేదీ గురువారం ఉదయం 10:00 గం లకు పెడన నియోజకవర్గంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి యండపల్లి గాందీనగర్ గ్రామాలలో నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కృత్తివెన్ను మండలం యండపల్లి గాందీనగర్ గ్రామాల్లో ఇంటి ఇంటికి తిరిగి సమాచారం తెలియచేసిన తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు .పెడన పట్టణంలోని తామర చెరువు వద్ద మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఘన స్వాగతం పలికి, అక్కడి నుంచి ర్యాలీగా మచిలీపట్నం--పెడన ప్రధాన రహదారి మీదుగా ఫ్లైఓవర్ ఎదురుగా ఉన్న బెరకా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుని టీడీపీ క్యాడర్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మంత్రి శ్రీ నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయడం ప్రతి టీడీపీ పార్టీ నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు, మరియు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జి లు మరియు గ్రామ పార్టీ నాయకులు భారీగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నికి సీనియర్ పార్టీ నాయకులు పిన్నింటి రత్తయ్య మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు, దాసరి శ్రీనివాసరావు భక్తుల పూర్ణ కన్నా సుబ్బయ్య దాసరి కృష్ణ ఆకుల కృష్ణ, ధన్యవాదాలు నాగబాబు సోదా బత్తుల మారుతి కొప్పర్తి ధర్మారావు గండు సత్యం తోట తాతయ్య పిన్నింటి బాబీ, కన్నా అంజి ముత్యాల నాగబాబు, చంద్రాల సుబ్బారావు, మరియు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలకే ఫ్లెక్సీల అడ్డంకి!

**కలెక్టర్ కార్యాలయం మార్గంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలు కనిపించకుండా ఫ్లెక్సీలు**

**మహనీయుల విగ్రహాలకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు డిమాండ్**




**మార్కాపురం : సెప్టెంబర్ 16 (ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**

మహనీయుల విగ్రహాలకు కనీస గౌరవం కూడా దక్కని పరిస్థితి మార్కాపురం పట్టణంలో నెలకొంది. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో ఏర్పాటు చేసిన "మహాత్మ జ్యోతిరావు పూలే", భారత రాజ్యాంగ నిర్మాత "డాక్టర్ బీఆర్ అంబేద్కర్" విగ్రహాలకు అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఆ మహనీయుల విగ్రహాలు ప్రజలకు స్పష్టంగా కనిపించని పరిస్థితి ఏర్పడింది. నిత్యం జిల్లా ఉన్నతాధికారులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిలోనే ఈ పరిస్థితి నెలకొనడం చర్చనీయాంశంగా మారింది.

**విగ్రహాలకు అడ్డంగా ఫ్లెక్సీలు**

సామాజిక సమానత్వం, విద్య, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల విగ్రహాలను గౌరవప్రదంగా, స్పష్టంగా కనిపించేలా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు అన్నారు. అలాంటి విగ్రహాలకు అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సముచితం కాదని ఆయన పేర్కొన్నారు."మీరే పీకి పారవేయండి"..

**కమిషనర్ సమాధానంపై అభ్యంతరం**

ఈ అంశాన్ని ఇప్పటికే మార్కాపురం మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఫ్లెక్సీలను తొలగించాలని కోరినప్పటికీ, సమస్యను పరిష్కరించాల్సిన అధికారి నుంచి "మీరే పీకి పారవేయండి" అనే విధంగా సమాధానం రావడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని చింతగుంట్ల బాబు ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు వాటిని ప్రజలే పరిష్కరించుకోవాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

**జిల్లా ఉన్నతాధికారుల రాకపోకల మార్గంలోనే..**

కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజూ ఇదే మార్గంలో ప్రయాణిస్తుంటారని ఆయన గుర్తుచేశారు. మహనీయుల విగ్రహాలు ఫ్లెక్సీల వెనుక కనిపించకుండా ఉన్న విషయం అధికారుల దృష్టికి రాకపోవడం ఆశ్చర్యకరమని, ఒకవేళ దృష్టికి వచ్చినా చర్యలు తీసుకోకపోవడం మరింత బాధాకరమని అన్నారు.

**ఫ్లెక్సీలకు అనుమతులు ఉన్నాయా?**

ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారు? వాటికి అనుమతులు ఉన్నాయా? విగ్రహాలకు అడ్డంగా ఏర్పాటు చేసేందుకు ఎవరు అనుమతించారు? అనే అంశాలపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని చింతగుంట్ల బాబు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉంటే వాటిని తొలగించడంతో పాటు బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి**

మార్కాపురం ఎమ్మెల్యే ఈ అంశంపై తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి మహనీయుల విగ్రహాలకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని చింతగుంట్ల బాబు విజ్ఞప్తి చేశారు. మహనీయుల విగ్రహాలకు గౌరవం కల్పించే విషయంలో రాజకీయాలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

**మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు**

భవిష్యత్తులో పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల విగ్రహాలకు అడ్డంగా ఎలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు కాకుండా మున్సిపల్ అధికారులు కఠినమైన పర్యవేక్షణ చేపట్టాలని చింతగుంట్ల బాబు డిమాండ్ చేశారు. విగ్రహాల చుట్టూ ఉన్న ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటి గౌరవం, దృశ్యమానతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రముఖ న్యాయవాది సర్వ లలిత కుమారి వి హెచ్ పి కృష్ణా జిల్లా సత్సంగ ప్రముఖ్‌గా నియామకం



**మచిలీపట్నం, సెప్టెంబర్ 14:(మీ వార్త ప్రతినిధి)** ప్రముఖ న్యాయవాది శ్రీమతి సర్వ లలిత కుమారి ని విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా సత్సంగ ప్రముఖ్‌గా నియమించారు. కోజిల్లిపేటలోని జోగుమాంబ ఆశ్రమంలో గణేష్ చవితిని పురస్కరించుకుని సత్సంగ కార్యక్రమంలో ఈ నియామకాన్ని ప్రకటించారు.జిల్లాలో సత్సంగ కార్యక్రమాలను విస్తరించడం, వివిధ ప్రాంతాల్లో కుటుంబాలు, మహిళలు, యువతను సత్సంగాలతో అనుసంధానించడం, భారతీయ సంస్కృతి, ధార్మిక విలువలు మరియు సేవా భావంపై అవగాహన పెంపొందించడం వంటి బాధ్యతలను శ్రీమతి సర్వ లలిత కుమారి నిర్వహించనున్నారు.సత్సంగ కార్యకలాపాల విస్తరణకు ప్రాధాన్యత,శ్రీమతి సర్వ లలిత కుమారి నియామకంతో కృష్ణా జిల్లాలో సత్సంగ కార్యక్రమాలను మరింత వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు వి హెచ్ పి దృష్టి సారించనుంది. గ్రామాలు, పట్టణాల్లో సత్సంగాలను నిర్వహిస్తూ కుటుంబ విలువలు, భారతీయ సంస్కృతి మరియు సనాతన సంప్రదాయాలను తదుపరి తరాలకు పరిచయం చేయడంతో పాటు యువతను సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

సత్సంగాల ద్వారా వ్యక్తిలో సద్గుణాలు, క్రమశిక్షణ, సేవా భావం మరియు సమాజం పట్ల బాధ్యత పెంపొందించడంతో పాటు సామాజిక సమరసతను బలోపేతం చేయవచ్చని వి హెచ్ పి నాయకులు పేర్కొన్నారు.

ఆధ్యాత్మిక సమావేశానికి పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం మరియు సామాజిక చైతన్యానికి వేదికగా నిలుస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు..ప్రస్తుత కాలంలో కుటుంబ విలువలు, భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయాలను యువతకు చేరువ చేయడంలో సత్సంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. పి వి ఎస్ నాయుడు ముఖ్య అతిథిగాఈ కార్యక్రమానికి వి హెచ్ పి కృష్ణా జిల్లా ప్రభారి పి వి ఎస్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలో సత్సంగ కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. సామాజిక సమరసతకు సత్సంగం వేదిక,కుల, ప్రాంత, ఆర్థిక భేదాలకు అతీతంగా ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో సత్సంగాలు ఉపయోగపడతాయని కార్యక్రమంలో పేర్కొన్నారు. పరస్పర గౌరవం, సోదరభావం మరియు సామాజిక సమరసతను పెంపొందించడం ద్వారా సమాజంలో ఐక్యతను బలోపేతం చేయవచ్చని తెలిపారు."నేను" అనే భావన నుంచి "మనము" అనే భావన వైపు సమాజాన్ని నడిపించడంలో సత్సంగాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సత్సంగ కార్యక్రమాలను విస్తరించి, కుటుంబాలు, మహిళలు మరియు యువతను మరింతగా భాగస్వామ్యం చేయడంలో ఆమె సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తారని ఆయన ఆకాంక్షించారు. డా. బురగడ్డ శ్రీనాథ్ అభినందించారు.కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీమతి సర్వ లలిత కుమారి, దూళిపాల రాము, వర్రే రాజశేఖర్, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీమతి అంబటి వసుందర తదితర వి హెచ్ పి నాయకులు పాల్గొన్నారు. సత్సంగాల ద్వారా సేవా భావం, సామాజిక సమరసత మరియు పరస్పర సోదరభావాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు వి హెచ్ పి నాయకులు తెలిపారు.


## మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం

**మండలం టిడిపి అధ్యక్షులు గోపినాగబాబు**

**పెడన, సెప్టెంబర్ 15(మీ వార్త ప్రతినిధి)** ఈ నెల 17వ తేదీ గురువారం నియోజకవర్గంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి మండలాల్లోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు తెలిపారు.పెడన పట్టణంలోని తామర చెరువు వద్ద మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికి, అక్కడి నుంచి ర్యాలీగా మచిలీపట్నం--పెడన ప్రధాన రహదారి మీదుగా ఫ్లైఓవర్ ఎదురుగా ఉన్న బెరకా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుని టీడీపీ క్యాడర్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయడం ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు




## పాలకొల్లు నియోజకవర్గం లో రూ. 3.34 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.

**పాలకొల్లు : సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**రైతాంగానికి మేలు జరిగేలా సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.

గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. గత ప్రభుత్వంలో రైతు పండించుకున్న ధాన్యమును అమ్ముకోవాలంటే, రైస్ మిల్లుల వద్ద రాత్రింబవళ్లు వారం, పది రోజులపాటు పడిగాపులు పడాల్సి వచ్చేది.రైతుకు నచ్చిన మిల్లుకు ధాన్యమును అమ్ముకునే పరిస్థితి లేదు.

నేడు కూటమి ప్రభుత్వంలో ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకునేలా అవకాశం కల్పించాం. ధాన్యం అమ్మిన 48 గంటల్లో సొమ్ములను రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నాం. గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1600 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ గిడ్డంగుల్లో, మౌళిక సౌకర్యాలు కల్పించి రైస్ మిల్లర్స్, రైతుల కోసం పనిచేస్తున్నాం.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

**జల్లేపల్లి వెంకట చిరంజీవి వెంకట అంజలి దంపతులు**



**పోలవరం మీ వార్త , సెప్టెంబర్ 15 పోలవరం** మండలం పాత నూతన గూడెం గ్రామంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జల్లేపల్లి వెంకట చిరంజీవి దంపతులు, వెంకట అంజలి, జల్లేపల్లి రాంబాబు దంపతులు, వెంకటలక్ష్మి తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల శేఖర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పుష్పాలు, పండ్లు సమర్పించారు. వినాయకుడికి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. వినాయక చవితి సందర్భంగా స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఉత్సవ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలకు సుఖసంతోషాలు కలగాలి

**ఏపీ క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ దంపతులు**



**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 15** పోలవరం నియోజకవర్గ ప్రజలకు, ప్రత్యేకంగా చేగొండపల్లి గ్రామ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఏపీ క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ దంపతులు. సోమవారం పోలవరం మండలం చేగొండపల్లిలో వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలు తొలగిపోయి, చేపట్టిన ప్రతి కార్యం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## మంత్రి లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం

**మండలం టిడిపి అధ్యక్షులు గోపినాగబాబు**



**పెడన, సెప్టెంబర్ 15(మీ వార్త ప్రతినిధి)** ఈ నెల 17వ తేదీ గురువారం నియోజకవర్గంలో నిర్వహించనున్న తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారని ఈ కార్యక్రమానికి మండలాల్లోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు తెలిపారు.పెడన పట్టణంలోని తామర చెరువు వద్ద మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికి, అక్కడి నుంచి ర్యాలీగా మచిలీపట్నం--పెడన ప్రధాన రహదారి మీదుగా ఫ్లైఓవర్ ఎదురుగా ఉన్న బెరకా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకుని టీడీపీ క్యాడర్ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయడం ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు పార్టీ నాయకులు పాల్గొన్నారు


## పాలకొల్లు నియోజకవర్గం లో రూ. 3.34 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.






**పాలకొల్లు : సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.**రైతాంగానికి మేలు జరిగేలా సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.గత ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో రైతుల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారు. గత ప్రభుత్వంలో రైతు పండించుకున్న ధాన్యమును అమ్ముకోవాలంటే, రైస్ మిల్లుల వద్ద రాత్రింబవళ్లు వారం, పది రోజులపాటు పడిగాపులు పడాల్సి వచ్చేది.రైతుకు నచ్చిన మిల్లుకు ధాన్యమును అమ్ముకునే పరిస్థితి లేదు. నేడు కూటమి ప్రభుత్వంలో ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకునేలా అవకాశం కల్పించాం. ధాన్యం అమ్మిన 48 గంటల్లో సొమ్ములను రైతు బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నాం. గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన 1600 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది.రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ గిడ్డంగుల్లో, మౌళిక సౌకర్యాలు కల్పించి రైస్ మిల్లర్స్, రైతుల కోసం పనిచేస్తున్నాం.

# నర్సాపురం నియోజకవర్గంలో పండుగ కళ ఉట్టిపడుతోంది

**నర్సాపురం నియోజకవర్గంలో 500 గణేష్ మండపాలకు 7 కేజీల లడ్డు లను అందజేసిన ఎమ్మెల్యే నాయకర్**

**నర్సాపురం : సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** నర్సాపురం వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా నర్సాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజల భక్తి, ఉత్సాహాన్ని మరింత పెంచేలా నర్సాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ పరిధిలోని 500 గణేష్ మండపాలకు, ఒక్కొక్కటి 7 కేజీల బరువుతో ప్రత్యేకంగా తయారు చేయించిన లడ్డూలను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే స్వయంగా మండపాల నిర్వాహకులకు ప్రసాదాన్ని అందజేయడంతో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు నర్సాపురం నియోజకవర్గ



ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మండపాల నిర్వాహకులకు, భక్తులకు ఆయన సూచించారు. ప్రజలందరూ ఐక్యతతో, సోదరభావంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.



500 గణేష్ మండపాలకు 7 కేజీల చొప్పున లడ్డూల పంపిణీ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. గణనాథుని ఆశీస్సులతో నర్సాపురం నియోజకవర్గం సుభిక్షంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకాంక్షించారు.

# గణపతి జ్ఞానానికి వివేకానికి విజయానికి ప్రతీక

**ఆధ్యాత్మిక చైతన్యానికి నిలువెత్తుగణపతి జ్ఞానానికి వివేకానికి విజయానికి ప్రతీక**

**ఆధ్యాత్మిక చైతన్యానికి నిలువెత్తు ప్రతీకగా చవితి వేడుకలు**

**భీమవరంలో పలు చోట్ల జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ;** గణపతి జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం భీమవరం పట్టణంలో పలు చోట్ల జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. రెడ్డి కాలనీలోని మురుగు బోధి వద్ద జరిగిన వినాయక చవితి సంధర్భంగా పూజ కార్యక్రమంలోనూ, సుంకర పద్దయ్య వీధిలోని గణపతి ఆలయంలో జరుగుతున్న వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, రెస్ట్ హౌస్ రోడ్డులో గంగా యూత్ వారి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, శ్రీరాంపురం చెట్టు కింద సాయి బాబా గుడి వద్ద శ్రీరాంపురం యూత్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, రాయలం ఆర్చ్ శ్రీఆంజనేయ స్వామి గుడి శ్రీబాల గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, మెంటే వారి తోటలో మెంటేవారి తోట యూత్ అధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, టు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉప్పులూరి చంద్రశేఖర్ అధ్వర్యంలో జరిగిన వినాయక చవితి కార్యక్రమంలోనూ, రాయలంలోని సాయిబాబా మందిరంలో జరిగిన వినాయక చవితి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కమిటి సభ్యులు ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి సన్మార్గాన్ని చూపే చవితి వేడుకలు మనకు సామాజిక స్పృహను ఐక్యతను నేర్పిస్తాయని అన్నారు. మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యానికి నిలువెత్తు ప్రతీకగా చవితి వేడుకలు కనిపిస్తాయని, వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలన్నారు. వాడవాడలా వినాయక చవితి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో ఆయా మండపాల కమిటి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు. ప్రతీకగా చవితి వేడుకలు భీమవరంలో పలు చోట్ల జరిగిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం ; సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** గణపతి జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సంప్రదాయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సోమవారం భీమవరం పట్టణంలో పలు చోట్ల జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. రెడ్డి కాలనీలోని మురుగు బోధి వద్ద జరిగిన వినాయక చవితి సంధర్భంగా పూజ కార్యక్రమంలోనూ, సుంకర పద్దయ్య వీధిలోని గణపతి ఆలయంలో జరుగుతున్న వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, రెస్ట్ హౌస్ రోడ్డులో గంగా యూత్ వారి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, శ్రీరాంపురం చెట్టు కింద సాయి బాబా గుడి వద్ద శ్రీరాంపురం యూత్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, రాయలం ఆర్చ్ శ్రీఆంజనేయ స్వామి గుడి శ్రీబాల గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, మెంటే వారి తోటలో మెంటేవారి తోట యూత్





అధ్వర్యంలో వినాయక చవితి పూజ కార్యక్రమంలోనూ, టు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉప్పులూరి చంద్రశేఖర్ అధ్వర్యంలో జరిగిన వినాయక చవితి కార్యక్రమంలోనూ, రాయలంలోని సాయిబాబా మందిరంలో జరిగిన వినాయక చవితి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కమిటి సభ్యులు ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి సన్మార్గాన్ని చూపే చవితి వేడుకలు మనకు సామాజిక స్పృహను ఐక్యతను నేర్పిస్తాయని అన్నారు. మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యానికి నిలువెత్తు ప్రతీకగా చవితి వేడుకలు కనిపిస్తాయని, వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలన్నారు. వాడవాడలా వినాయక చవితి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. కార్యక్రమంలో ఆయా మండపాల కమిటి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# తౌషిక్ చావు.. మౌలాబి మరణం.. ఇప్పుడు నిందితులు ఎవరు?

**ఒక బిడ్డ మృతి.. నిజం కోసం తల్లి పోరాటం.. చివరకు అదే తల్లి మృతిసకాలంలో స్పందించని వ్యవస్థపై సమాజం సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేది ఎవరు?బిడ్డ మరణంపై న్యాయం కోసం పోరాడిన తల్లి కూడా మృతి.. సకాలంలో స్పందించని వ్యవస్థలపై అనేక ప్రశ్నలు**

**సింగరాయకొండ : సెప్టెంబర్ 15(ప్రకాశం - మార్కాపురం జిల్లా ప్రతినిధి)**
చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని ఆశించి బిడ్డను పాఠశాలకు పంపిన తల్లిదండ్రులకు చివరికి మిగిలింది కన్నీళ్లే. తమ కుమారుడు తౌషిక్ ఎలా మృతి చెందాడో తెలుసుకోవాలని, అతడి మరణానికి కారణాలు వెలుగులోకి రావాలని న్యాయపోరాటం చేసిన తల్లి మౌలాబి కూడా మృతి చెందడం సమాజాన్ని కలచివేస్తోంది. ఒక బాలుడి మరణం.. దాని వెనుక నిజం కోసం తల్లి చేసిన పోరాటం.. చివరకు తల్లి మరణం. ఈ వరుస ఘటనలు ఇప్పుడు అనేక ప్రశ్నలను ప్రజల ముందుంచుతున్నాయి.

**పది నిమిషాల ముందు మాట్లాడిన బిడ్డ.. ఆ తర్వాత శవంగా**

కనిగిరికి చెందిన తల్లిదండ్రులు తమ కుమారుడు తౌషిక్‌ను మెరుగైన విద్య అందుతుందనే ఆశతో సింగరాయకొండలోని చైతన్య విద్యాసంస్థలో చేర్పించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఒక ఉదయం తల్లితో మాట్లాడిన కొద్దిసేపటికే బాలుడు మృతి చెందినట్లు సమాచారం అందడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. బాలుడి మృతిపై కుటుంబ సభ్యుల్లో అనుమానాలు వ్యక్తమై, అసలు ఏం జరిగిందో తేల్చాలని వారు కోరారు.

**బిడ్డ శవంతో కలెక్టరేట్ వరకు తల్లి పోరాటం**

కన్న కొడుకు మృతిని తట్టుకోలేని మౌలాబి.. తనకు సమాధానాలు కావాలని పట్టుబట్టింది. బిడ్డ మృతిపై న్యాయం చేయాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టింది. తన కుమారుడి మరణానికి సంబంధించిన నిజాలు బయటకు రావాలని కోరుతూ అధికారులను ఆశ్రయించింది. న్యాయం కోసం ఆమె చేసిన ప్రయత్నాలు కొనసాగాయి.

**సమాధి దగ్గర తల్లి రోదన.. "బిడ్డా మళ్లీ ఎప్పుడు పుడతావు?"**

బిడ్డను కోల్పోయిన బాధను తల్లి ఎంతగా భరించిందో ఆమె చేసిన ఆందోళనలు, కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు తెలియజేస్తున్నాయి. బిడ్డ సమాధి వద్ద కన్నీరు పెట్టుకున్న ఆమె.. తన కుమారుడి జ్ఞాపకాలతో తల్లడిల్లింది. న్యాయం కోసం ఒకవైపు పోరాడుతూనే, మరోవైపు కొడుకు లేని లోటుతో మానసికంగా కుంగిపోయింది.

**కనిగిరి నుంచి సింగరాయకొండకు.. ఒంటరి దీక్ష**

న్యాయం కోసం మౌలాబి పలుమార్లు కనిగిరి నుంచి సింగరాయకొండకు వచ్చి ఆందోళన చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె పోరాటాన్ని ఎంతమంది గమనించారు? ఆమెకు ఎంతమంది అండగా నిలిచారు? ఆమె ఫిర్యాదులపై అధికారులు ఏ చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు మిగిలిపోయాయి.

**ఫిర్యాదులపై సకాలంలో చర్యలు జరిగి ఉంటే?**

ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. బాలుడి మృతిపై కుటుంబం చేసిన ఫిర్యాదులపై సంబంధిత విద్యాశాఖ, పోలీసు శాఖలు తమ పరిధిలో సకాలంలో చర్యలు తీసుకున్నాయా? కుటుంబానికి అవసరమైన సమాచారం, న్యాయపరమైన భరోసా అందిందా? విచారణలో పురోగతిపై వారికి స్పష్టత ఇచ్చారా? అనే అంశాలపై సమగ్ర సమీక్ష అవసరం.
ఎవరినైనా ముందుగానే దోషిగా నిర్ధారించడం కాదు.. కానీ ఫిర్యాదు చేసిన కుటుంబానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాత్రం వ్యవస్థలపై ఉంటుంది.

**తల్లి ఆత్మహత్య.. చివరి హెచ్చరికలా మారిన విషాదం**

బిడ్డ కోసం న్యాయం కోరుతూ పోరాడిన మౌలాబి చివరకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఒంగోలులో చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆమె ప్రాణాలను కాపాడలేకపోయారు.
బిడ్డ కోసం న్యాయం కోరుతూ పోరాడిన తల్లి కూడా ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది.

**తల్లి వెళ్లిపోయాక.. విద్యాశాఖ చర్య ఎందుకు?**

మౌలాబి మృతిచెందిన అనంతరం సింగరాయకొండలోని చైతన్య విద్యాసంస్థ గుర్తింపును రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించడం మరో ప్రశ్నకు కారణమైంది. చర్య తీసుకోవాల్సిన పరిస్థితులు ముందుగానే ఉన్నాయా? ఉంటే అవి ఎందుకు ఆలస్యమయ్యాయి? కుటుంబం పోరాడుతున్న సమయంలోనే





సంబంధిత అధికారులు స్పందించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదా? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానాలు రావాల్సి ఉంది.

**ఆలస్యమైన న్యాయం.. నిజంగా న్యాయమేనా?**

న్యాయం ఆలస్యమైతే అది న్యాయం కాదనే మాట తరచూ వింటుంటాం. అయితే ఇక్కడ ఒక తల్లి న్యాయం కోసం పోరాడుతూనే ప్రాణాలు కోల్పోయింది. ఆమె లేని తర్వాత చర్యలు ప్రారంభమైతే.. ఆ చర్యలు ఆమెకు తిరిగి జీవితాన్ని ఇవ్వగలవా?
తౌషిక్‌ను తిరిగి తీసుకురాలేం. మౌలాబిని కూడా తిరిగి తీసుకురాలేం. కానీ వారి మరణాల వెనుక ఉన్న నిజాలు వెలుగులోకి రావాలనే డిమాండ్‌ను మాత్రం విస్మరించలేం.

**ఇప్పుడు ఎవరిని నిందించాలి?**

ఇది కేవలం ఒక కుటుంబం ఎదుర్కొన్న విషాదం కాదు. ఒక బాలుడి మృతిపై వచ్చిన ఫిర్యాదు నుంచి తల్లి ఆత్మహత్య వరకు జరిగిన పరిణామాలపై ఎక్కడ స్పందన లోపించింది? ఎక్కడ ఆలస్యం జరిగింది? ఎక్కడ వ్యవస్థ విఫలమైంది? అన్నదానిపై సమగ్ర విచారణ జరగాలి. తుది బాధ్యత ఎవరిదో దర్యాప్తులో తేలాలి. కానీ బాధ్యత వహించాల్సిన వ్యవస్థలు మాత్రం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే.

**ఇది తౌషిక్ కథ మాత్రమే కాదు.. మౌలాబి కథ మాత్రమే కాదు**

పిల్లలను పాఠశాలకు పంపించే ప్రతి తల్లిదండ్రి భద్రత, విద్య, న్యాయం విషయంలో వ్యవస్థపై నమ్మకం ఉంచుతారు. ఆ నమ్మకం దెబ్బతింటే దాని ప్రభావం

# 44 ఏళ్లుగా శ్రీనివాస రాజు అందించిన సేవలు ఎనలేనివి

**అంకిత భావంతో పని చేస్తే ప్రతి చోట గుర్తింపు**

**ఎమ్మెల్యే గన్ మెన్ శ్రీనివాస్ రాజు ను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు, ఎంపీ సత్యనారాయణ**



**భీమవరం ; సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** గత 44 ఏళ్లుగా అనేక చోట్ల గన్ మెన్ గా శ్రీనివాస రాజు అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు వద్ద గన్ మెన్ గా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మంతెన శ్రీనివాస రాజుకు వీడ్కోలు కార్యక్రమాన్ని భీమవరం ఆనంద్ ఇన్ పంక్షన్ హాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి చోట అంకితభావంతో విధులు నిర్వహించిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ 44 ఏళ్లుగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఇటీవల జాతీయ సేవా పతకం పొందడం సంతోషదాయకమన్నారు. మాజీ ఎంపీ కను మూరి బాపిరాజు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు లు మాట్లాడారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, బంధు మిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

# లంబోదరుడి దీవెనలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు

**భీమవరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు .. ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం : సెప్టెంబర్ 15 మీ వార్తా జిల్లా ప్రతినిధి.** వినాయక చవితి పండుగ వేళ లంబోదరుడి దీవెనలతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటున్నానని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే అంజిబాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో శుభాలు కలగాలని, ప్రజల జీవితాల్లో గణనాథుడు విఘ్నాలు తొలగించి విజయాలను అందించాలని అన్నారు. పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు సూచించారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాయింట్ పెర్సన్లకు శిక్షణ.




**రౌతులపూడి సెప్టెంబర్ 15 :( మీ వార్త న్యూస్ ప్రతినిధి)**
మండల వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు ఆధ్వర్యం లో రైతు సేవ కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సహకారం తో బి. ఆర్. సి. పాయింట్ పర్సన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి గ్రామ సంఘం నుండి ఎంపిక కాబడిన పాయింట్ పర్సన్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్. టి. రామరాజు ఈ సంవత్సరం ఏర్పడిన ఎల్ -నినో ప్రభావం వలన వాతావరం లో వచ్చే మార్పులు రైతులకు వివరించారు. దానికి తగట్టు గా పంటలు వేసే విధానంలో రైతులు అనుసరించవలసిన విధానాన్ని వివరించారు . పంట నమోదు అలాగే మిల్లెట్ సోయింగ్ గురించి మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు శిక్షణ సమావేశంలో రైతులకు తెలియజేశారు. జరిగింది. ఈ సందర్భంగా సీసీ నాగమణి మాట్లాడుతూ బి. ఆర్. సి. లను లను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని దానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. బి. ఆర్. సి. పాయింట్ పర్సన్ పాత్ర చాలా విశ్లేష మైంది కాబట్టి పాయింట్ పర్సన్ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని ఎమ్. టి. వరలక్ష్మన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్. ఎమ్. టి.వాసం సతీష్, పి. వి. వి.సత్యనారాయణ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు .

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 30 రోజుల శాంతియుత నిరసన



**మచిలీపట్నం, సెప్టెంబర్ 15(వార్తా ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 30 రోజుల శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సెప్టెంబర్ 8, 2026 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ న్యాయం చేయడం, ప్రధాన డిమాండ్ అయిన రెగ్యులరైజేషన్, 100 శాతం స్థూల వేతనం ఇతర ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం 30 రోజుల శాంతియుత నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ విషయంపై జేఏసీ నాయకులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, జాయింట్ డైరెక్టర్, డీఎంఈ, డీపీఎచ్, డీఎస్‌హెచ్ తదితర ఉన్నతాధికారులకు వినతులు సమర్పించినట్లు వెల్లడించారు.

# కోసూరు దళితవాడలో సామాజిక సమరసతకు ప్రతీకగా రుద్ర--సిందూర అర్చన

**మొవ్వ, సెప్టెంబర్ 14:(మీ వార్త ప్రతినిధి)** మొవ్వ మండలం కోసూరు దళితవాడలోని రామాలయంలో ఆదివారం రాత్రి 7 గంటలకు రుద్ర అర్చన, సిందూర అర్చన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవభక్తితో పాటు దేశభక్తి, సామాజిక సమరసతను పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. సమాజంలోని ప్రతి వర్గం పరస్పర గౌరవం, ఆత్మీయత, సోదరభావంతో కలసిమెలసి జీవించాలనే సందేశాన్ని కార్యక్రమం ద్వారా చాటారు. కుల, వర్గ భేదాలకు అతీతంగా అందరూ ఒకే ఆధ్యాత్మిక వేదికపై కలిసి పాల్గొనడం సామాజిక సమరసతకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా దళిత పూజారి శ్రీ మద్దుల ఏడుకొండలు రుద్ర అర్చన, సిందూర అర్చన పూజలను నిర్వహించారు. ఆలయ పూజా కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావడం ద్వారా సామాజిక సమానత్వం, పరస్పర గౌరవం, సోదరభావం మరింత బలపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో వందేమాతరం, జనగణమన ఆలపించడం ద్వారా దైవభక్తితో పాటు దేశభక్తి భావాలను చాటారు. దేశం, ధర్మం, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

అనంతరం వి హెచ్ పి కృష్ణా జిల్లా ప్రభారి శ్రీ పి వి ఎస్ నాయుడు అందించిన నూతన వస్త్రాలను శ్రీ ప్రసన్న ఆంజనేయులు చేతుల మీదుగా దళిత పూజారి శ్రీ మద్దుల ఏడుకొండలకు బహుకరించారు.

దళితవాడలో భక్తి, సామాజిక సమరసత, ఆత్మీయతను పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న ఆంజనేయులు, శ్రీమతి సుభాషిణి, శ్రీ ధూళిపాల శ్రీ రామచంద్రమూర్తి, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీమతి కాటూరి నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వి హెచ్ పి కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.



దళితవాడల్లో దైవభక్తి, దేశభక్తితో పాటు సామాజిక సమరసతను బలోపేతం చేసే కార్యక్రమాలు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు పరస్పర గౌరవం, సోదరభావంతో కలిసి ముందుకు సాగినప్పుడే సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు, భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# గౌతమ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు..

**జీలుగుమిల్లి. ( మీ వార్త ప్రతినిధి)** మండలంలోని దర్భగూడెం గ్రామానికి చెందిన కూటమి నాయకులు పామర్తి రమేష్ కుమారుడు పామర్తి గౌతమ్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వెంటనే దర్భగూడెంలోని పామర్తి రమేష్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, గౌతమ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ.. గౌతమ్ మృతి కుటుంబానికి తీరని లోటని, చిన్న వయసులోనే మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బండారు అనిల్. స్థానిక కూటమి



నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు..

# నష్టం ఒకరికి జరిగితే -- పరిహారం వేరొకరికి ఇస్తారా?

**వంకర టింకర్లుగా జాతీయ రహదారి నిర్మాణం**

**జాతీయ రహదారి 365 బిబి బాధితులు ఆందోళన**

**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** జాతీయ రహదారి నిర్మాణంలో నష్టం ఒకరికి జరుగుతుంటే లక్షల్లో పరిహారం వేరొకరికి ఇచ్చి కమిషన్లు తీసుకుని రహదారి నిర్మాణాన్ని మార్పు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం రౌతు గూడెం గ్రామస్తులు ఆందోళన చేశారు.జాతీయ రహదారి 365 బిబి నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్నాయంటూ కొందరికి నష్టపరిహారం కొందరికి లక్షలలో అందించి అక్రమంగా కమిషన్లు పొంది ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని వారు ఆరోపిస్తున్నారు. జీలుగుమిల్లి నుంచి పట్టిసీమ వరకు జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణానికి రహదారికి ఇరువైపులా ఉన్న నివాసాలు తొలగించేందుకు నివాస గృహాలకు నష్టపరిహారం అందించే విషయంలో అనేక అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నివాస గ్రహాలకు కొలతలతో సంబంధం లేకుండా నచ్చిన విధంగా అక్రమ పద్ధతిలో సొమ్ములు చెల్లించినట్లు పేర్కొంటున్నారు. రహదారి నిర్మాణంలో ఒక్కఅడుగు నేల ఉన్నప్పటికీ, నివాసగృహం మొత్తానికి లెక్కగట్టి లక్షల్లో డబ్బు చెల్లించారని అయితే నిర్మాణం జరిగే సమయంలో ఆ ఒక్క అడుగులో ఒక్క అంగులం కూడా భూమి తీసుకోకుండా రహదారి వేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. నష్ట పరిహారం అందించిన నివాస గృహాలను తొలగించకుండా రహదారిని అలైన్మెంట్ పక్కకు



మళ్ళించి ఎటువంటి నష్టపరిహారం ఇవ్వని తమ గృహాల పక్కకు నెట్టేసారని రౌతు గూడెం గ్రామానికి చెందిన బాధితులు కారం మల్లమ్మ కొప్పుల వెంకాయమ్మ కొప్పుల రాంపండు కాసాని సత్యవతి బుర్రపాటి వాసు పేర్కొన్నారు. తమ గ్రామంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి అక్రమాలమయంగా సాగుతుందని పేర్కొన్నారు. గ్రామంలో పలువురికి రహదారిలో ఇల్లు కోల్పోతారంటూ ఒక ఇంటికి 30 లక్షలు ఒక ఇంటికి 15 లక్షలు ఒక ప్రార్ధన మందిరానికి 30 లక్షలు మరో ఇంటికి 15 లక్షలు ఇలా కోట్ల రూపాయలు నష్టపరిహారి కింద వారి అకౌంట్లో జమ చేశారు. అయితే నిర్మాణం జరిగే నాటికి నష్టపరిహారం పొందిన ఇళ్లలలో ఒక్క ఇంటిని కూడా ఒక్క అంగుళం భూమి కూడా అంటుకోకుండా రహదారి నిర్మాణం అలైన్మెంట్ను పూర్తిగా అధికారులు వంకర టింకర్లుగా మార్చి తమ ఇళ్లపైకి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణంతో తమ ఇంటి ముందు ఉన్న డ్రైనేజీ మునిగిపోయింది దాంతో తాము వరద ముంపుకు



గురవుతున్నామని తమ ఇల్లు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కొందరి ఇళ్లకు కోట్లల్లో లక్షల్లో నష్టపరిహారం ఇచ్చి వారి వద్ద నుంచి కమిషన్లు తీసుకొని తమ ఇళ్ళ వైపు రహదారిని నిర్మిస్తున్నారని ఆరోపించారు. కొలతలతో సంబంధం లేకుండా నచ్చిన వారికి నచ్చిన విధంగా నష్టపరిహారం అందించారు. వారి నుండి కమిషన్ తీసుకున్నారు. ఇప్పుడు వారికి నచ్చినట్లు రహదారిని మెలికలు మెలికలుగా వేస్తున్నారు అని ఆరోపిస్తున్నారు. రహదారి నిర్మాణంలో నష్టపరిహారంలో జరిగిన అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ తమకు నచ్చినట్లు రహదారిని నిర్మిస్తున్నారని ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోకపోతే రహదారి నిర్మాణ పనులు జరగనివ్వమని గ్రామస్తులు హెచ్చరించారు. . ఈ కార్యక్రమంలో కొప్పుల మహేష్. పరికెల శ్రీను. గోపిన రాము. కారం రాము. గోపిన వెంకటేష్. గ్రామస్తులు పాల్గొన్నారు. .

# రవీందర్ కుటుంబానికి అండగా ఉంటా: మంత్రి పొన్నం ప్రభాకర్....

**గీకురు రవీందర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పు...**

**అధైర్యపడొద్దు.. కష్టకాలంలో మీకు అండగా ఉంటాను" -- కుటుంబ సభ్యులకు మంత్రి భరోసా...**

**చిగురుమామిడి సెప్టెంబర్ 15 (మీ వార్త విలేకరి):**చిగురుమామిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. రవీందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేసిన మంత్రి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రవీందర్ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవీందర్ మృతి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి, చిగురుమామిడి ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు.

రవీందర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు అందె సురేష్, సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మర్కా రాజ్ కుమార్, డీసీసీ కార్యదర్శి సాంబారి బాబు, మాజీ డీసీసీ అధికార ప్రతినిధి అయిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు వంగర మల్లేశం, సర్పంచులు ఆకవరం భవాని శివప్రసాద్, గోగూరు లక్ష్మి మురహరారెడ్డి, చింతపుల నరేందర్,రూజూ డైరెక్టర్ లు పోటు మల్లారెడ్డి, బెజ్జంకి భాగ్య, మర్రి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గజ్జెల రాములు, పుదరి వేణు, వంగ కనకయ్య, పూల లచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మారెడ్డి, వడియాల రవీందర్ రెడ్డి, పచ్చిమట్ల జగన్, జిల్లాల భగవాన్ ప్రసాద్, దోబ్బల బాబు, చెల్పూరి విష్ణుమ చారి,గుడిసె అర్జున్, పచ్చిమట్ల అజయ్, సిరవేణి సంపత్, గడ్డం అనిల్, కవ్వంపెల్లి సంజీవ్,దోమ తిరుపతి రెడ్డి,చెరుకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# చేతబడి చేస్తున్నారని చిన్నారులను చితకబాదిన హెచ్ఎం

**ముమ్మిడివరం సెప్టెంబర్ 10 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి నల్లావారిపేట మండల పరిషత్ స్కూల్లో చేతబడి చేస్తున్నారు అని విద్యార్థులను చింతబరికితో చితక బాదిన హెడ్మాస్టర్.ఈ విషయమై పేరెంట్స్ వివరణ అడుగగా కొడతాం వుంటే వుంచండి లేకపోతే మీ పిల్లల టీసీలు తీసుకొని వెళ్లిపోండి అని సహచర ఉపాధ్యాయిని అంటున్నారు.అంతే కాకుండా యు.టి.ఎఫ్ నాయకులు తీసుకొచ్చి పేరెంట్స్ ని మీ పిల్లల మీద పోలీసులకు ఫిర్యాదు చేస్తామని భయపెడుతున్నారు.ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ప్రభుత్వ బడులలో జాయిన్ చెయ్యాలి అంటుంటే టీసీ ఇచ్చేస్తాం అనడం ఏమిటని పేరెంట్స్ గ్రామస్తులు అంటున్నారు.



# గూడూరు లో ఈ- పంట నమోదు కార్యక్రమం

**జాయింట్ కలెక్టర్ ఒ జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమణి**



**గూడూరు సెప్టెంబర్ 15(మీ వార్త ప్రతినిధి)** మంగళవారం కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి రమణి గూడూరు మండలంలోని ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. గూడూరులో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకుని, ఈ కె వై సి చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఇప్పటివరకు 7800 హెక్టర్స్ ఈ పంట నమోదు చేయడం జరిగింది. అట్లాగే ఈసారి ధాన్యం కొనుక్కోలుకి ఫార్మర్ ఐడి లింక్ చేయడం జరిగింది. కావున ప్రతి రైతు ఫార్మారెడ్డి నమోదుచేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.శివరామకృష్ణ, వి ఏ ఏ లు పూజ ప్రియదర్శిని, షేక్ నీలోఫర్,సుకన్య రైతులు పాల్గొన్నారు,

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలవరం డీఎస్పీ కె జయకృష్ణ

**పోలవరం మీ వార్త సెప్టెంబర్ 15** ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ పోలవరం మండలం పట్టిసీమ వద్ద గణేష్ నిమజ్జనానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పోలవరం తహసీల్దార్, పోలవరం సీఐ, పోలవరం ఎస్ఐ తదితర అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను డీఎస్పీ గారు పరిశీలించి, గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ప్రాణనష్టం లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో సరైన లైటింగ్ ఏర్పాటు చేయడం, రక్షణ బోట్లు అందుబాటులో ఉంచడం, లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేయడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అంతకుముందు పోలవరం తహసీల్దార్ కార్యాలయంలో పోలవరం తహసీల్దార్, పోలవరం ఎస్ఐ, పోలవరం ఎంపీడీవో ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

ప్రజలు గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఆనందంగా పాల్గొనేలా, ప్రతి ఒక్కరి భద్రతకు భరోసా కల్పించే విధంగా అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు.



# ప్రభుత్వ పాఠశాలలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల షెడ్యూల్



**చింతూరు,సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :** మండలంలోని 103 ప్రభుత్వ యాజమాన్యం జిల్లా పరిషత్,ఎంపీపీ,జీపీస్,ఏ హెచ్ ఎస్,ఏపీ ఆర్ ఎస్,కేజీబీవీ,ఈ ఎం ఆర్ ఎస్,పాఠశాలల్లో ఈనెల 29వ తేదీన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించడానికి షెడ్యూలు విడుదలయిందని మండల విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు మీ వార్త ప్రకటనలో తెలిపారు.18వ తేదీన పాఠశాలలలో ఓటర్ లిస్ట్ ప్రకటన,25వ తేదీన అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా విడుదల, 29వ తేదీన ఎన్నికల నిర్వహణ,ఎన్నుకోబడిన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు నిర్వహించబడతాయని యం ఈ ఓ తెలియజేశారు.

# పాఠశాలలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకి పునాదులు

**ఆధునిక సదుపాయాలతో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణం**

**వీరవాసరం, రాయకుదురులో ప్రాథమిక పాఠశాల నూతన భవనాలు, సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం: సెప్టెంబర్ 15:** మీ వార్త ప్రతినిధి: పాఠశాలలు చదివే విద్యార్థుల భవిష్యత్తుకి పునాదులను, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఆధునిక మౌలిక సదుపాయాలతో ప్రాథమిక పాఠశాల భవనాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం వీరవాసరం గ్రామం పెదపేటలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని, నడపనవారిపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ బడుల్లో కల్పిస్తున్న ఈ సదుపాయాలను తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాయకుదురులో సిసి రోడ్లు, సైన్స్ ల్యాబ్ ప్రారంభం శివారు గ్రామాలకు సైతం సిమెంట్ రోడ్లు వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భీమవరం, వీరవాసరంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం రాయకుదురు గ్రామంలో కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఎదురుగా సిసి రోడ్డును, రాయకుదురు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి చదువులను చదువుకోవాలన్నారు. గ్రామస్థులు, గ్రామ పెద్దలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు"

**నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**

**గజఈతగాళ్లకు ప్రత్యేకంగా టీషర్టుపంపిణీ చేసిన జిల్లా ఎస్పీ**

**వినాయక నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**ఒంగోలు : సెప్టెంబర్ 16(మీ వార్త జిల్లా ప్రతినిధి)** వినాయక చవితి ఉత్సవాల అనంతరం నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జనాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలో అధిక సంఖ్యలో నిమజ్జనాలు జరిగే కొత్తపట్నం, పాకాల తీర ప్రాంతాలను మంగళవారం జిల్లా ఎస్పీ "వి.హర్షవర్ధన్ రాజు" సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రదేశాలను పరిశీలించి, పోలీసు శాఖ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం జరుగుతున్న ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నిమజ్జనల వద్ద డ్రోన్లు మరియు సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచటం, భద్రతా సిబ్బంది, ప్రత్యేక పోలీసు బృందాలు కూడా విధుల్లో భాగంగా పాల్గొన్నాయి. తీర ప్రాంతాల్లో నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా మరియు సురక్షితంగా జరిగేలా చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత తదితర అంశాలపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహాల నిమజ్జనాల్లో ఎలాంటి అపశ్రుతులు లేదా అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాదాలు సంభవించకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు జరగేలా చూడాలని, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని, భక్తులు ఎక్కువ లోతులోకి వెళ్ళకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు భద్రతా సూచనలు, నిమజ్జనానికి సంబంధించిన మార్గదర్శకాలను తెలియజేస్తూ ఉండాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్ళు, హెచ్చరిక బోర్డులు, కట్‌ఆఫ్ బోట్లు, లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు వంటి అవసరమైన భద్రతా సామగ్రిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గజఈతగాళ్లకు ప్రత్యేక టీ-షర్టులు అందజేయడం ద్వారా వారు సులభంగా గుర్తించబడేలా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా మెరైన్ పోలీసులు కూడా విధుల్లో పాల్గొని సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున అన్ని భద్రతా, బందోబస్తు చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులు, మెరైన్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్లను అందుబాటులో




ఉంచడంతో పాటు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. నిమజ్జనం జరిగే కొత్తపట్నం, పాకాల తీర ప్రాంతాల్లో అదనపు ఎస్పీలను ప్రత్యేకంగా నియమించినట్లు వివరించారు. భక్తులు పోలీసులకు సహకరిస్తూ, పోలీసుల సూచనలు పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాలువలు, చెరువులు, నదులు తదితర నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ స్టేషన్ అధికారులు కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన ప్రదేశాల్లో ఈత రాని వారు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు లోతైన నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలు నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. నిమజ్జన ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేందుకు పోలీసులు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి!

**సింగరాయకొండ విద్యార్థి, తల్లి మృతికి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత**

**అధికార, ప్రతిపక్ష నేతల అండతోనే కేసును నీరుగార్చే కుట్ర**

**స్పందించని జగన్ కు ప్రతిపక్ష నాయకుడిగా ఉండే అర్హత లేదు**

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్**

**ప్రకాశం జిల్లా, కనిగిరి : సెప్టెంబర్ 16 (మీ వార్త జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల అరాచకాలకు అంతులేకుండా పోతోందని, సింగరాయకొండలో విద్యార్థి సయ్యద్ తౌసిఫ్ హత్య, ఆ బిడ్డకు న్యాయం జరగాలని పోరాడిన తల్లి ఆత్మహత్య చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కనిగిరిలో జరిగిన బాధిత మాతృమూర్తి అంత్యక్రియల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసును నీరుగార్చే కుట్ర**

సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ వెనుక అధికార పార్టీకి, ప్రతిపక్ష వైసీపీకి చెందిన నాయకులతో పాటు ఒక పోలీస్ ఉన్నతాధికారి బంధువులు ఉన్నారని, అందుకే ఈ కేసును పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని రామచంద్రయాదవ్ ఆరోపించారు. ఈ ఘటన వెనుక ఎంతటి పెద్దవారున్నా తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆరు నెలలుగా ఆ తల్లిదండ్రులు న్యాయం కోసం పోరాడుతుంటే, విద్యాశాఖ, పోలీస్ వ్యవస్థ వారిని వేధించి, బెదిరించి ఆ తల్లి ఆత్మహత్య చేసుకునే స్థాయికి తీసుకువచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తర్వాత కూడా పోస్టుమార్టం చేయకుండా 36 గంటల పాటు ఆ కుటుంబాన్ని పోలీసులు భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు.




**నారా లోకేష్ రాజీనామా చేయాలి**

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదని, తక్షణమే ఆయన రాజీనామా చేయాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. విద్యాశాఖను గాలికి వదిలేసి, విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద ముడుపులు తీసుకుంటూ వారికి రాజ్యసభ వంటి పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వనరులు, భూములను దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాల మీద లేదని మండిపడ్డారు. కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని హత్య చేస్తే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని, ఇలాంటి ఘటనలకు నారా లోకేష్ బాధ్యత వహించాలన్నారు.

**జగన్ కు సిగ్గుండాలి**

రాష్ట్రంలో ఇంత దారుణం జరిగి ఒక విద్యార్థి, తల్లి ప్రాణాలు కోల్పోతే ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. రౌడీలు, గుండాలకు అన్యాయం జరిగితే పరిగెత్తుకుంటూ వెళ్లే జగన్ కు, ఈ ఘటనపై స్పందించే తీరిక లేదా అని నిలదీశారు. అలాగే టీడీపీ సోషల్ మీడియా ఈ ఘటనను కులం, మతం రంగు పులిమి పక్కదారి పట్టించే నీచమైన చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

చిలకలూరిపేటలో బీటెక్ చదువుతున్న మైనార్టీ విద్యార్థినిని దారుణంగా కాల్చి చంపినా, ఇప్పుడు ఆరవ తరగతి విద్యార్థిని హత్య చేసి తల్లి ఆత్మహత్యకు కారణమైనా ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. ముస్లిం మత పెద్దలు, సమాజం ఈ అరాచకాలపై స్పందించాలని పిలుపునిచ్చారు. బాధిత



కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీసీవై పార్టీ అండగా ఉండి పోరాడుతుందని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు.

**తుది ప్రశ్నలు ఇవే.....**

సింగరాయకొండ తౌషిక్ ఘటన ఇప్పుడు ఒక కుటుంబ విషాదాన్ని దాటి ప్రభుత్వ పరిపాలనా బాధ్యతకు సంబంధించిన అంశంగా మారింది. హైకోర్టు ఫోరెన్సిక్ పరీక్షకు ఆదేశించిన నేపథ్యంలో దర్యాప్తు పారదర్శకంగా జరగడం అత్యంత కీలకం. ప్రభుత్వం నిజంగా ఎలాంటి తప్పు చేయలేదని భావిస్తే, దర్యాప్తు పురోగతి, ఫోరెన్సిక్ ఆధారాలు, బాధ్యత నిర్ధారణ తదితర అంశాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ఉంది. అదే సమయంలో ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు కూడా ఆధారాలతో ప్రశ్నించాల్సి ఉంటుంది. తౌషిక్ మృతికి న్యాయం జరగాలి. మౌలాబీ మృతికి కారణమైన పరిస్థితులపై కూడా నిజాలు వెలుగులోకి రావాలి. దోషి ఎవరు అన్నది రాజకీయ రంగు లేకుండా ఆధారాల ఆధారంగా తేలాలి. విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి రాజీ ఉండకూడదు. ఇదే ఇప్పుడు సింగరాయకొండ ప్రజలు, బాధిత కుటుంబం, ప్రజాస్వామ్య సమాజం కోరుతున్న ప్రధాన న్యాయం.

## పెడన మున్సిపాలిటీ లో గల 23 వార్డులను 28 వార్డులుగాపునర్విభజన



**పెడన సెప్టెంబర్ 15(మీ వార్త ప్రతినిధి)** శ్రీయుత కమిషనర్ మరియు సంచాలకులు పురపరిపాలనశాఖ వారి ఉత్తర్వులు నం. 13033/115/2026/హెచ్ వన్ ద్వారా తేదీ: 14.09.2026. ప్రస్తుతం పెడన మున్సిపాలిటీ లో గల 23 వార్డులను 28 వార్డులు గా పునర్విభజించుటకు ప్రతిపాదించబడినది. ఈ వార్డుల ప్రతిపాదనలకు సంభందించి తుది వివరాలు మున్సిపల్ కమిషనరు వారి కార్యాలయములో సాదారణ ప్రజల పరిశీలనకు ఉంచబడినవి. వివరాలు మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభియుర్ధి అధికారి కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కార్యాలయం, నోటిస్ బోర్డులలో పరిశీలనార్ధం ఉంచబడినది అని తెలియజేయుటమైనది.

## ఇంజనీర్లకు ఆరాధ్యుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**ఏపీఆర్డబ్ల్యూఎస్ఏఈ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్ వర్మ**




**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** ఇంజనీర్ల పాలిట ఆరాధ్య దైవం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఏపీ ఆర్డబ్ల్యూఎస్ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సిహెచ్ వర్మ అన్నారు. భారతరత్న,సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి పురస్కరించుకొని తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీఆర్డబ్ల్యూఎస్ఏఈ సంఘం ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత భారతరత్న,సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు ఇంజనీర్లు రక్తదానం చేశారు. రిటైర్డ్ ఇంజనీర్లను సంఘం ఘనంగా సత్కరించింది. కార్యక్రమానంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ఏఈ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ వర్మ మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో మహోన్నత సేవలందించిన మహనీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అన్నారు. ఆయన ఇంజనీర్లకు ఆయన ఆరాధ్యుడు అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు అనిర్వచనీయం అని పేర్కొన్నారు. ఆధునిక మైసూర్, కర్ణాటక రూపకల్పనలోనే కాకుండా భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు. కేవలం భారత దేశంలో మాత్రమే కాక శ్రీలంక,టాంజానియా దేశాలలో కూడా ఆయన జన్మదినం సందర్భంగా ఇంజనీర్స్ డే జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. త్రినాథ్ బాబు,ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విశ్వనాథ్ రెడ్డి,సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కె. ధనానంద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ పీఆర్వో కె.వి. రమణ, తాడేపల్లిగూడెం ఏఈ రాజా శ్రీనివాస్,పెంటపాడు ఏఈ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల కు స్మశాన వాటిక స్థలం కేటాయించండి ప్రాజెక్టు అధికారికి వినతి



**చింతూరు,సెప్టెంబర్ 15 మీ వార్త ప్రతినిధి :** దళితులకు స్మశాన వాటిక కేటాయించాలని చింతూరు బి ఆర్ అంబేద్కర్ దళిత సంఘ నాయకులు ఐ టి డి ఎ పి ఓ శుభమ్ నొక్వాల్ కు వినతి పత్రం ఇచ్చారు. అధికారికి వివరిస్తూ గతంలో తమ సభ్యులు ఎవరైనా చనిపోతే శబరి నది ఒడ్డున పూడ్చి పెట్టేవారమని ఆ స్థలంప్రవాహ వేగానికి కోతకు గురైనదని,ప్రస్తుతం స్మశాన వాటిక లేనందున తమ సంఘానికి స్థలం కేటాయించాలని పత్రం ఇవ్వగా పి ఓ స్పందించి ఒక వారం లేక పది రోజుల్లో స్థలం ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మెల్లెం నాగేంద్రం, ప్రధాన కార్యదర్శి ఇంటి సుదర్శన్ కుమార్ నాయకులు నక్క రజనీ కుమార్ ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపురంలో శోభాయమానంగా పెద్ద వినాయకుడి కమిటీ ఆధ్వర్యంలో గణనాధుని ఊరేగింపు



**పెంటపాడు సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** మండలంలోని అలంపురంలో పెద్ద వినాయకుడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని ఊరేగింపు శోభయమానంగా సాగింది. 74 సంవత్సరాలుగా స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని వినాయక చవితి సందర్భంగా ఊరేగించే ఆనవాయితీని ఉత్సవ కమిటీ కొనసాగించారు. ఈ సందర్భంగా స్వామివారి ఊరేగింపు హంస వాహనంలో ఏర్పాటుచేసి భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా సన్నాహాలు చేశారు. ఈ ఊరేగింపులో యువత నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నాగసర్పం ను దర్శనార్థం ప్రదర్శించడం అందర్నీ ఆకట్టుకుంది. స్వామివారి ఉత్సవ కమిటీ 74 సంవత్సరాలుగా చవితి వేడుకలు నిర్వహించడం చవితి రోజునే ఊరేగింపు అంగరంగ వైభవంగా చేయడం చుట్టుపక్కల గ్రామాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ ఉత్సవంలో డీజే,తీన్మార్, వివిధ రకాల అలంకరణలతో ఏర్పాటుచేసిన కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాలను పెద్ద వినాయకుడి ఉత్సవ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవి కిరణ్ కు ఘన సత్కారం



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)** ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ - తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) అధ్యక్షుడిగా ఎన్నికైన మైలవరపు రవికిరణ్ ను కొండ్రుపోలు భగత్ సింగ్ కాలనీవాసులు సోమవారం ఘనంగా సత్కరించారు. తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు శివారు భగత్ సింగ్ కాలనీ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఈ సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వడ్డెర సంఘ గౌరవాధ్యక్షుడు ఓర్సు వెంకటరావు మాట్లాడుతూ తమ కాలనీవాసి అయిన రవికిరణ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికవడం చాలా ఆనందంగా ఉంది. సమాజ హితం కోరుతూ మీడియా రంగంలో 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆయనకు మరిన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. అనంతరం తనను అభిమానంతో సత్కరించిన వడ్డెర సంఘ నాయకులకు రవికిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ అధ్యక్షులు కూరాకుల వెంకటేష్, కార్యదర్శి వల్లెపు దుర్గారావు, సహాయ కార్యదర్శి వల్లెపు ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గొడ్డెళ్ల శివకృష్ణ, సభ్యులు నంద్యాల సాయి, గుంజే రవి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ ఎమ్. వి. సుభాష్



**జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 15 ( మీ వార్త ప్రతినిధి ):**
పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జంగారెడ్డిగూడెం సీఐ ఎం వి సుభాష్ సూచించారు.
ఈ సందర్భంగా వేగవరం ఎర్రకాలువ జలాశయం వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని సీఐ ఎం వి సుభాష్ పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎస్సై ఎన్ వీర ప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు, వేగవరం పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ దాసరి రాంబాబు , వేగవరం వి అర్ ఓ డి వి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 15 (మీ వార్త ప్రతినిధి)**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్లను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పందిళ్లలో కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, తాడేపల్లిగూడెం ప్రజలందరికీ సుఖశాంతులు,సుభిక్షం కలగాలని కోరుకుంటూ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను, నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని ఆయా ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలవరంలో సర్వసభ్య సమావేశం..




పోలవరం మీ వార్త సెప్టెంబర్ 15 పోలవరం  మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జి మణికుమారి ఆధ్వర్యంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని  పలు శాఖల అధికారులు పాల్గొని మండలంలోని తమ పరిధిలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సభకు వివరించారు. అనంతరం పరిపాలనా పరమైన వార్షిక ప్రగతి,భవిష్యత్ ప్రణాళికలు, బడ్జెట్ ఆమోదం మరియు ప్రజా  సమస్యలపై చర్చించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మీడియం సింగరాజు, యనమల శ్రీదేవి,ఎంపీడీవో జి మణికుమారి, తహసిల్దార్ సాయిరాజు, ఎస్ఐ పి అప్పారావు, మండల విద్యాశాఖ అధికారి ఎల్ సత్యనారాయణ , ఎంపీటీసీలు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, పలు శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## హిందువుల తొలి పండుగ వినాయక చవితి

**చవితి వేడుకల్లో గణనాథున్ని దర్శించుకుని ఆయా మండలపాలకు రూ 40 వేలు సహకారం అందించిన చైర్మన్ డా. గంటా త్రిమూర్తులు**



**భీమవరం : సెప్టెంబర్ 15: మీ వార్త ప్రతినిధి:** హిందువుల తొలి పండుగ వినాయక చవితి అని, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ప్రజలంతా వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానని రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని 4,5,10,12, 16 వార్డులోనూ, పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలోను మండపాల్లోని స్వామివారిని కార్పొరేషన్ చైర్మన్ త్రిమూర్తులు దర్శించుకున్నారు. ఆయా మండపాలకు వారి వంతుగా త్రిమూర్తులు రూ 40 వేలు సహకారాన్ని అందించారు. అయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే గణనాథుడి కృపాకటాక్షాలతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, . ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, ప్రశాంతంగా జీవించాలని ప్రార్థించారు.

## కృష్ణయ్యపాలెంలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వజ్రోత్సవ వేడుకలు



**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ (15 మీ వార్త ప్రతినిధి)** మండలంలోని కృష్ణయ్యపాలెంలో వినాయక చవితి సందర్భంగా వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. గ్రామంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వేంచేసియున్న సిద్ధి వినాయక ఆలయం వద్ద నుంచి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 75వ గణనాథుని ఉత్సవం,జాతరను తలపించేలా గ్రామంలోని వీధి వీధులకు స్వామి వారి ఊరేగింపు అట్టహాసంగా నిర్వహించారు. సుమారు రూ. 45 లక్షల ఖర్చుతో కేరళ, తమిళనాడు,పూణే,బెంగాల్, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి సంప్రదాయం నృత్యాలు, అగోరా నృత్యాలు,ఐదు రకాల బ్యాండ్ మేళాలు,ఐదు రకాల డీజే లు,విచిత్ర వేషధారణలతో నిర్వహించిన ఊరేగింపుతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవాన్ని చూసేందుకు వివిధ గ్రామాల నుంచి  వచ్చిన భక్తుల వాహనాలు నిలుపుదల చేసేందుకు పది ఎకరాల ఖాళీ పార్కింగ్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ యువత భారీ ఎత్తున ఉత్సవ ఏర్పాట్లు నిర్వహించగా తాడేపల్లిగూడెం రూరల్ ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో సుమారు 10 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ ఊరేగింపులో విఘ్నేశ్వరుని వేషధారణ,కనకదుర్గమ్మ తల్లి వాహనానికి ముందు హనుమంతుని బొమ్మలకు మధ్య వినాయకుని బొమ్మ కలిగిన వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవం 75 వ సంవత్సరం కావడం విశేషం అన్నారు. వజ్రోత్సవం సందర్భంగా ఖర్చుకు వెనకాడకుండా స్వామివారి ఊరేగింపును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలు చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణి



**వెలేరుపాడు, సెప్టెంబర్15 ( మీ వార్త ప్రతినిధి )** మండల టీడీపీ పార్టీ కార్యలయం లో అనారోగ్యంతో బాధపడుతూ పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన లబ్ధిదారులకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి  చెక్కులను  కూటమి నాయకులు పంపిణీ చేశారు.  రుద్రంకోట గ్రామానికి చెందిన మెండెం రాములు,వెలేరుపాడు గ్రామానికి చెందిన వేల్పూరి జయరాజు కుటుంబాలకు ఈ చెక్కులను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి ఆధ్వర్యంలో బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కు,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు  కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు,,



**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**సెప్టెంబరు 14 :పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో హిందీ దివస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందీ భాష ప్రాముఖ్యతను, భారతీయ సంస్కృతిలో దాని విశిష్ట స్థానాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలతో హిందీ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం హిందీ భాషకు సంబంధించిన అలంకరణలు, సందేశాలతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని చాటే విధంగా హిందీ పద్యాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భాషా సంబంధిత ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి రామరాజు మాట్లాడుతూ... హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదనీ భారతదేశంలోని భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలను అనుసంధానించే వారధి అన్నారు.  విద్యార్థులు హిందీ భాషను నేర్చుకోవడంతో పాటు దాని గొప్పతనాన్ని, భారతీయ సంస్కృతితో ఉన్న అనుబంధాన్ని తెలుసుకోవాలన్నారు. భాషా వైవిధ్యంలో ఏకత్వమే భారతదేశం యొక్క ప్రత్యేకత అని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించడం, వారి సృజనాత్మకతను వెలికితీయడం, భారతీయ భాషలు మరియు సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డీన్ మనేష్, సి ఇంచార్జి శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జి బి కల్పన, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గౌరీదేవి, ఏఓ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం మంగినపూడి సాగర తీరాన మహాగణపతిని దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్



మచిలీపట్నం సెప్టెంబర్ 15(మీ వార్త ప్రతినిధి) సాగర తీర మహాగణపతిని దర్శించుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్గవర్నర్ నజీర్ కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన వేద పండితులు మచిలీపట్నం మంగినపూడి సాగర తీరాన ఏర్పాటు చేసిన 63 అడుగుల సప్తమృత్తిక విజయ గణపతిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న గవర్నర్ ,గవర్నర్ కు స్వాగతం పలికిన మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్, జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు

## పోషకాహార ప్రాధాన్యత పై అవగాహన.



**అనంతగిరి,సెప్టెంబర్ 15 ( మీ వార్త )** మండలం లో అనంతగిరి 2 అంగన్‌వాడీ కేంద్రంలో అనంతగిరి సూపర్వైజర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని సిబ్బంది వివరించారు. గర్భిణులు,బాలింతలు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ పోషణ మాసం కార్యక్రమం సెప్టెంబరు 9వ తేదీ అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కమిడిలక్ష్మి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## 44 ఏళ్లుగా శ్రీనివాస రాజు అందించిన సేవలు ఎనలేనివి

## అంకిత భావంతో పని చేస్తే ప్రతి చోట గుర్తింపు

**ఎమ్మెల్యే గన్ మెన్ శ్రీనివాస్ రాజు ను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు, ఎంపీ సత్యనారాయణ**



**భీమవరం: సెప్టెంబర్ 15: మీ వార్త ప్రతినిధి:** గత 44 ఏళ్లుగా అనేక చోట్ల గన్ మెన్ గా శ్రీనివాస రాజు అందించిన సేవలు ఎనలేనివని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు వద్ద గన్ మెన్ గా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన మంతెన శ్రీనివాస రాజుకు వీడ్కోలు కార్యక్రమాన్ని భీమవరం ఆనంద్ ఇన్ పంక్షన్ హాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి చోట అంకితభావంతో విధులు నిర్వహించిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ 44 ఏళ్లుగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఇటీవల జాతీయ సేవా పతకం పొందడం సంతోషదాయకమన్నారు. మాజీ ఎంపీ కను మూరి బాపిరాజు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు లు మాట్లాడారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, బంధు మిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

## విద్య గణపతి నవరాత్ర ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం: సెప్టెంబర్ 15: మీ వార్త ప్రతినిధి:** భీమవరం గునుపూడి లోని శ్రీవిద్యాగణపతి ఆలయంలో స్వామివారి 23వ వార్షిక నవరాత్ర మహోత్సవాలను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనం అందించి ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే అంజిబాబు ను సత్కరించారు. శ్రీఉమా సోమేశ్వర గునుపూడి భీమవరం బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో గత 23 ఏళ్లుగా గణపతి నవరాత్ర మహోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్కృతిక కార్యక్రమాలతో పూజ కార్యక్రమాలతో ఎంతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మజ్యోసుల సుబ్రమణ్యం, వాడపల్లి రాము మాట్లాడుతూ ఈనెల 22వ తేది వరకు  స్వామివారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేస్తామని, అదే విధంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళా వేదికపై రోజుకొక కళ ప్రదర్శన లు ఏర్పాటు చేస్తున్నామని, కూచిపూడి నృత్య ప్రదర్శన, సంగీత విభావరి, భక్తిగానమృతం, కోలాటం, డాన్స్ బేబీ డాన్స్ మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలన్నారు. సమాఖ్య సభ్యులు, కమిటి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.